


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
అన్నమయ్య
బుధవారం | 11 మార్చి 2026
పేజీలు 8




# కొండెక్కిన పశుగ్రాసం ధరలు

**-ఒక ఎకరా ఉల్లిపొట్టు రూ 7,500**

**-ఎకరా వేరుశనగ కట్టే రూ 8,500**

**దువ్వూరు,సూర్య న్యూస్ :** జిల్లాలో ఈ ఏడాది వర్షపాతం చాలా తక్కువగా నమోదు కావడంతో పశుగ్రాసం కొరత ఎదురైంది. దువ్వూరు మండలం లోని కొన్ని ప్రాంతాల్లో బోరు బావుల పరిధిలో ఉన్న రైతులు సాగుచేసిన పశుగ్రాస పంటలపై ఆధార పడాల్సి వస్తోంది. ముఖ్యంగా దువ్వూరు మండలంలోని వివిధ గ్రామాల్లో పండించే పంటలపై పొరుగు ప్రాంతాల రైతులు ఆశిస్తున్నారు.రబీ సీజన్ కింద సాగు చేసిన పంటలు ప్రస్తుతం చేతికొస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు.



వీటిలో వేరుశనగ, కొర్ర,ఉల్లి పంటల నుంచే వచ్చే పశు గ్రాసం అత్యధకంగా వస్తోందని రైతులు వివరిస్తున్నారు. వేసవి కాలంలో పశుగ్రాసం ధరలకు రెక్కలొస్తున్నాయి. ఒక ఎకరా ఉల్లిపొట్టు ధర 7,000 నుంచి 8,000 రూపాయలు వరకు పలుకుతుందని కొనుగోలు దారులు అంటున్నారు. అలాగే వేరుశనగ కట్టే ఒక ఎకరా ఎనిమిది వేల నుంచి తొమ్మిది వేల రూపాయలు వరకు కొని తీసుకెళుతున్నామని పశువుల యజమానులు తెలియజేస్తు న్నారు. వేరుశనగ కట్టే,మినుము పొట్టు, కొర్ర చెత్త గుడిపాడు,మిర్జాకాన్ పల్లె, రామాపురం, సంజీవరెడ్డిపల్లె, చిన్నసింగనపల్లె, పెద్దసింగనపల్లె, చల్లబసాయపల్లె, గొల్లపల్లె, రామాపురం, దువ్వూరు, మదిరేపల్లె, నీలాపురం, దాసరిపల్లె మూడిండ్ల పల్లె,తదితర గ్రామాల నుంచి పశు గ్రాసం తీసుకెళుతున్నారు. దువ్వూరు మండలం నుంచి ఇతర ప్రాంతాలకు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కడప, బద్వేలు తదితర ప్రాంతాలకు పశుగ్రాసం కొనుగోలు చేసి ట్రాక్టర్లతో తీసుకెళ్తున్నారు. ఒక ట్రాకర్ మిగతా 2లో






## కడప నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ దాడులు



**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప నగరపాలక సంస్థ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో లో మంగళవారం ఏసీబీ అధికారులు మెరుపు దాడులు చేశారు. గత కొంతకాలంగా కడప నగరంలో బిల్డింగ్ పర్మిషన్‌లో టౌన్ ప్లానింగ్ సంబంధించిన అధికారులు కింది స్థాయి సిబ్బంది పోటాపోటీగా చేతివాటం ప్రదర్శించి భారీగా అక్రమాలకు పాల్పడుతూ సామాన్యులను పీడిస్తూ రెండు చేతుల లక్షలకు లక్షలు సంపాదిస్తున్నారని అటు ప్రభుత్వానికి ఇటు ఏసీబీ అధికారులకు అనేక ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలోనే పక్కా వ్యూహంతో ఏసిబి అధికారులు భారీ ఆపరేషన్ చేపట్టారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్లో అధికారుల మిగతా 2లో

## మాజీ సీఎం జగన్‌ని కలిసిన ముస్లిం మైనారిటీ నాయకులు

**- మదనపల్లి నుండి పాల్గొన్న నిస్సార్ అహ్మద్**

**- 8న విజయవాడలో వైకాపా ఇఫ్తారు విందు**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మైనారిటీల పక్షాన నిలబడే ఏకైక పార్టీ వైయస్సార్సిపినేనని నిరంతరం ప్రజలకు చేరువగా వుంటూ కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టాలని మాజీ మంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ సిపి సమన్వయకర్తలకు సూచించారు.మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ని మాజీ ఉప ముఖ్యమంత్రి అమ్జాద్ బాషాతోకలిసి మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,మగ్బుల్ సాహెబ్,నూరీ మిగతా 2లో





## ప్రతిష్టాత్మకంగా వై.వీ.యు కాన్వొకేషన్ల నిర్వహణ

**-మహోన్నత కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ రాక**

**-పట్టాలు అందుకో బోతున్న విద్యార్థులు**

**-విలేఖరుల సమావేశంలో వైవియు వి. సి. బెల్లంకొండ వెల్లడి**

**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్:**యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 13 వ తేదీన ఒకేసారి నాలుగు కాన్వకేషన్లు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మంగళవారం జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశం లో తెలిపారు. విశ్వవిద్యాలయం 11వ (2020-21), 12వ (2021-22) 13వ (2022-23), 14వ (2023-24) కాన్వకేషన్ల నిర్వహణకు కడపలోని యోగివేమన విశ్వవిద్యాలయం సిద్ధమైందన్నారు. ఈ కాన్వొకేషన్ లో 1,194 పీజీ పట్ట భద్రులకు, డిగ్రీ, పీజీ కోర్సులలో ప్రతిభావంతులకు 176 బంగారు పతకాలు, 70 మంది పరిశోధకులకు పీహెచ్డీ అవార్డులు అందజేస్తున్నామ న్నారు. నాలుగేళ్లకు కలిపి మరో ఇద్దరు ప్రముఖులకు మిగతా 2లో

## నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు

**-సమయపాలన అసలే లేదు -ప్రతి షాపు మినీ బారే**

**-పట్టించుకోని ప్రభుత్వ శాఖలు**

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ మన దేశానికి స్వాతం త్ర్యంతో పాటు మధ్య రహిత సమాజాన్ని కోరుకున్నారు. కానీ దురదృష్టవశాత్తు గాంధీ ఆశయం నెరవేరలేదు. మద్యం ద్వారా వచ్చే రాబడి తోనే ప్రభుత్వాలు మనుగడ కొనసాగిస్తున్న తీరు నెలకొంది. సమాజంలో అన్ని అనర్థాలకు మద్యమే మూలమని పవిత్ర గ్రంథాలు కూడా నొక్కి వక్కానిస్తున్నాయి. అయినా ఫలితం లేదు. ప్రభుత్వాలు మద్యం తాగడానికి ప్రోత్సహిస్తున్న విధానాలు సమాజానికి నష్టదాయకంగా మారాయి. పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్లలో కార్మికుల సంఖ్య అధికంగా ఉంటుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మద్యం పాలసీలో మిగతా 2లో



## కడప నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ దాడులు

**(మొదటి పేజీ తరువాయి)**నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు ఎవరిని బయటికి పంపకుండా వారి వద్ద నుండి సెల్ ఫోన్లు సైతం తీసేసుకున్నారు. భవన నిర్మాణాలకు సంబంధించిన ఫైళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి స్వాధీనం చేసుకున్నారు. సెక్షన్ లో ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు టౌన్ ప్లానింగ్ విభాగం ఫైళ్లను తనిఖీ చేసి అనుమానాస్పద లావాదేవీలపై దర్యాప్తు చేపట్టారు. కార్యాలయంలో కీలక పత్రాలు సేకరించి ఏసీబీ అధికారులు రికార్డు స్వాధీనం చేసుకున్నారు. సమగ్ర విచారణ చేసి అవినీతికి పాల్పడిన అధికారులు సిబ్బందిపై త్వరలోనే కేసులు నమోదు చేస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

## మాజీ సీఎం జగన్‌ని కలిసిన ముస్లిం మైనారిటీ నాయకులు

**(మొదటి పేజీ తరువాయి)**ఫాతిమా,ఖాదర్ బాషా,హఫీజ్ ఖాన్,రుహుల్లా ఇఫ్తారు విందుపై చర్చించడానికి కలవడం జరిగింది.ఈ సందర్భంగా గుంటూరు ఇఫ్తారు విందు నిర్వహణలో ఉన్న ఇబ్బందులు చర్చించారు.దీనిపై ముస్లిం మైనారిటీ నేతల అభిప్రాయాలు తెలుసుకున్నారు.అనంతరం ఈనెల 18న విజయవాడలో నిర్వహించాలని వైఎస్. జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారు.

**నిస్సార్ అహమ్మదుకి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆత్మీయ పలకరింపు**

మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మదును వైయస్సార్ సిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మదుతో మాట్లాడారు. ప్రజలకు చేరువగాచేపట్టిన పార్టీ కార్యక్రమాలపై అభినందించారు. కూటమి ప్రభుత్వం అవలభిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకుని వెళ్లడానికి ముందుండాలని సూచించారు.

## నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు

**(మొదటి పేజీ తరువాయి)**మార్పులు తెచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ప్రైవేటు వ్యక్తులకు షాపులను అప్పగించారు. ప్రస్తుతం ఎర్రగుంట్లలో ఏడు మద్యం షాపులతో పాటు ఒక బార్ అండ్ రెస్టారెంట్ నడుస్తున్నాయి. బార్ అండ్ రెస్టారెంట్ ఈమధ్యనే కొత్తగా ఏర్పాటు అయింది. మద్యం షాపులు ప్రారంభం నుండే నియమ నిబంధనలను పట్టించుకోవడం మానేశాయి. ఉదయం 5 గంటలకే షాపులను తెరవడం, తాగే వారికోసం షాపుల్లోనే కూర్చునే ఏర్పాటు చేయడం గమనార్హం. గ్రామాల్లో కుప్పలు తిప్పలుగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. దీంతో మద్యం ప్రజల ముంగిటకు వచ్చినట్లు అయింది. మద్యం ప్రియులు చాలామంది ఉదయాన్నే మద్యం సేవించి ఉపాధి పనులకు వెళ్లడం తగ్గింది. ఫలితంగా ఆయా కుటుంబాలు నరకాన్ని చవిచూస్తున్నాయి. నాపరాయి గనులు, పాలిష్ మిషన్లు, లారీలు, ట్రాక్టర్లకు వెళ్లే కూలీలు మద్యం సేవిస్తూ పనులకు దుమ్మా కొడుతుండటం తో దీని ప్రభావం ఆయా రంగాల వ్యాపారాలపై పడుతోంది. యజమానులు నష్టాల బారిన పడుతున్నారు. అనేక పాలిష్ మిషన్లు మూతపడ్డాయి అంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. యువత మత్తుపదార్థాలకు బానిసలుగా మారడం అధికమైంది. గంజాయి, మద్యం అంటే వాటిపట్ల సులభంగా ఆకర్షితులవుతున్నారు. మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో ఆయా కుటుంబాలు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. కన్నీళ్లను దిగమింగుకుని మహిళలు కూలి పనులు చేసుకుంటూ కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే మద్యం ప్రభావం సమాజంపై దుష్ఫలితాలకు అర్థం పడుతోంది. మద్యాన్ని నియంత్రించాల్సిన ప్రభుత్వాలు రోజురోజుకు దీన్ని అధికం చేస్తున్న తీరు శోచనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. మద్యం ప్రియులు రోగాల బారిన పడటం, ఉచిత వైద్యం కరువు కావడంతో చాలామంది అర్థాంతరపు చావులకు గురవుతున్నారు. కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి ఆత్మహత్యల సంఖ్య పెరగడం స్పష్టంగా కనిపిస్తోంది. నష్టదాయకంగా పరిణమించిన మద్యాన్ని ప్రోత్సహించకుండా నియంత్రించాలని, ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలకు ఉపక్రమించాలని అభ్యుదయవాదులు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ ఎన్నడు నెరవేరుతుందో వేచి చూడాలి.

## కొండెక్కిన పశుగ్రాసం ధరలు

**(మొదటి పేజీ తరువాయి)**ఉల్లి పొట్టు 20వేల రూపాయలు అవుతుందని కొనుగోలు దారులు పేర్కొంటున్నారు. వేరుశనగ కట్టే ఒక ట్రాకర్ 23వేల నుంచి 25వేల వరకు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు.ఉల్లి పొట్టు గొర్రెలు, మేకలకు పశుగ్రాసంగా ఉపయోగపడుతుందని గొర్రెల కాపరులు తెలుపుతున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది రబీలో సాగు చేసిన పంటల పశు గ్రాసంకు డిమాండ్ పెరిగింది. విపరీతంగా కొనుగోలు చేస్తుండగా పండించిన రైతులు సంతోషంగా ఉన్నారు. అయితే ప్రస్తుత కాలంలో పశువులను పోషించాలంటే చాలా కష్టం అవుతుందని పశువు రైతులు తెలియజేస్తున్నారు.



## ప్రతిష్టాత్మకంగా వై.వీ.యు కాన్వొకేషన్ల నిర్వహణ

**(మొదటి పేజీ తరువాయి)**గౌరవ డాక్టరేట్లు ఇవ్వనున్నామన్నారు. ఆ ఇద్దరి పేర్లు రాష్ట్ర గవర్నర్ గారి కార్యాలయం నుంచి ఆమోదం రాగానే వెల్లడిస్తామన్నారు.విద్యార్థుల పట్టాలు అందజేసే మహోన్నత కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ హాజరు కానున్నారని తెలిపారు. కాన్వకేషన్లో ఇన్ అప్సెన్సియా కింద 11,664 మంది డిగ్రీ విద్యార్థులు డిగ్రీలను అందుకోనున్నారని వివరించారు. రాష్ట్రంలో 70 ఏళ్లు, వందేళ్ల కిందట ఏర్పాటుచేసిన విశ్వవిద్యాలయా లతో 20 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన యోగి వేమన విశ్వవిద్యాలయం బోధన పరిశోధనలో పోటీ పడుతోందని, దేశ ప్రపంచ స్థాయిలో గుర్తింపును పొందిందని సంతోషం వ్యక్తం చేశారు. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్) ఏగ్రేడ్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకింగ్ లో అన్ని రాష్ట్రాల ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ర్యాంకుల్లో యోగివేమన యూని వర్సిటీ 1 నుంచి 50 నుంచి 100 లోపు ఉందన్నారు. ఈ ర్యాంకుల కంటే మరింత ఉన్నత గ్రేడ్, ర్యాంకులు సాధించడానికి సమిష్టిగా నిర్విరామంగా కృషి చేస్తున్నామన్నారు. మా విశ్వవిద్యాలయంలో వందమంది రెగ్యులర్ ఫ్యాకల్టీ, వారు కూడా విదేశాల్లో పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ చేసి ఉండడం మా ప్రగతికి మరింత దోహద పడిందన్నారు. విద్యార్థుల ప్రయోజనార్థం నెట్, సెట్ జాతీయ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని, క్రమం తప్పకుండా జాబ్ మేళా లను నిర్వహిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. నైపుణ్య ఆధారిత విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని పెంపొందించేలా మా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. విశ్వవిద్యాలయం బోధన పరిశోధనతో సామాజిక సేవలో కూడా ముందుందన్నారు. విశ్వవిద్యాలయం నోడల్ సెంటర్‌గా తమ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న ఎన్ఎస్ఎస్ యూనిట్లు రెండు జిల్లాలో 131 గ్రామాలను దత్తత తీసుకొని, రక్తదాన శిబిరాలు వైద్య శిబిరాలు, పరిశుభ్రత, ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని చెప్పారు. త్వరలోనే విద్యార్థుల ప్రయోజనార్థం కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. విశ్వ విద్యాలయం తో పాటు, వై.వి.యూ... పరిధిలోని డిగ్రీ కళాశాలలో ఒక ఫ్యాకల్టీని కెరీర్ కౌన్సిలర్ గా ఎంపిక చేసి శిక్షణ ఇచ్చి విద్యార్థులకు సేవలందించేలా చూస్తామన్నారు. ఆన్లైన్ ద్వారా కౌన్సిలింగ్ సెంటర్ 24 గంటలు పని చేసేలా ఒక ప్రత్యేక కార్యచరణను అమలు చేస్తామన్నారు. జాతీయ విద్యా విధానం-2020ని అనుసరించి ఇంటర్మీడియట్ తోనే విశ్వవిద్యాలయ విద్యను అందుకొనేలా వైవీయూలో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కోర్సులు ప్రారంభించనున్నామన్నారు. కొత్తగా ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్, బీటెక్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ అండ్ మిషన్ లెర్నింగ్ కోర్సులను తీసుకురానున్నామని తెలిపారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సంఖ్యను ఉంచడానికి ప్రణాళికబద్ధంగా ముందుకు వెళు తున్నామన్నారు. కాన్వకేషన్ విశ్వవిద్యాలయం వెలుపల నిర్వహించడానికి గల కారణాలను ఉప కులపతి వివరించారు. కాన్వకేషన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించడానికి అనువైన సమావేశ మందిరం లేదన్నారు. 20 ఏళ్ల విశ్వవిద్యాలయంలో వెయ్యి మంది కూర్చొనే ఆడిటోరియం లేక, 300 మంది కూర్చునే సమావేశ మందిరాల్లోనే సదస్సుల నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం నాలుగు కాన్వొకేషన్లను ఒకేసారి నిర్వహించి రావడం వల్ల విద్యార్థులు వారి తల్లిదండ్రుల సంఖ్య 2 వేలకు చేరుతుందన్నారు. వారందరి సౌకర్యార్థం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కాన్వొకేషన్ నిర్వహించాల్సి వచ్చిందన్నారు. దీనివల్ల విశ్వవిద్యాలయానికి ఆర్థికపరమైన వ్యయం తగ్గుతుందని చెప్పారు. విశ్వవిద్యాలయంలోని కాన్వకేషన్ కోర్ కమిటీ చర్చించి నిర్ణయించిందని తెలిపారు.అందరూ పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరారు. అయితే వచ్చే ఏడాది విశ్వవిద్యాలయంలోనే కాన్వొకేషన్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయానికి శాశ్వతమైన సమావేశ మందిరం నిర్మించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, దాతల సహకారాన్ని కూడా కోరనున్నామన్నారు. ఇది తన ప్రణాళికలో ఒక భాగం అన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు ఉపకులపతి సమాధానం ఇస్తూ విశ్వవిద్యాలయంలో అసంపూర్తి నిర్మాణాల కోసం నిధుల అవసరమని ప్రభుత్వానికి నివేదించామని, సానుకూలంగా స్పందన వచ్చిందని తెలిపారు. కాన్వొకేషన్ విజయవంతానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కె.ఎస్. వి. కృష్ణారావు, బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు ఆచార్య పార్వతి, విశ్వవిద్యాలయ పబ్లిక్ రిలేషన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ పి సరిత, డాక్టర్ టి. సురేష్ బాబు పాల్గొన్నారు.

## కొలువుతీరిన అభయ ఆంజనేయస్వామి నూతన పాలకమండలి

**- ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి**

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని పాతమార్కెట్ నందు ఉన్నటువంటి అభయ ఆంజనేయస్వామి దేవస్థాన నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమం మంగళవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొని ఛైర్మనుగా ఎస్.వి.మోహన్‌రెడ్డి, పాలక మండలి సభ్యులుగా టి.సత్యనారాయణ గుప్త, వై. మణిమోహన్, జి. అనిత లక్ష్మి, పూజారి సుమతి, అవ్వారు వెంకట స్వామి, చెన్నా మాధవి, అబ్బయ్య గారి వెంకట సుబ్బమ్మ, ఎ. వీర ప్రసాద్ పాలక మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఛైర్మన్, పాలకమండలి సభ్యులను టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డితో కలిసి సన్మానించిన ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య, మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, రాష్ట్ర షేక్ వెల్ఫర్ కార్పొరేషన్ ఛైర్మన్ వియస్ ముక్తియార్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెంబరు బద్వేలి శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, యువ నాయకుడు బచ్చల వీరప్రతాప్, నంద్యాల ఆనందభార్గవ రెడ్డి, శివాలయం ఛైర్మన్ వంగల నారాయణరెడ్డి, ప్రముఖులు ఇవి సుధాకర్ రెడ్డి, బుశెట్టి రామమోహన్ రావు, మారుతి ప్రసాద్ రెడ్డి, వద్ది బాలుడు, కొవ్వూరు రమేష్ రెడ్డి, అన్నవరం రామమోహన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆశా కార్య కర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-ఏఐటీయూసీ డిమాండ్**

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో ఆశా కార్యకర్తలపై సచివాలయ ఏఎన్ఎంల వేధింపులు ఆపాలని, వారి కనీస సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం కోడూరు ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. ఆశాలకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని, పనిభారం తగ్గించాలని, సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, అనారోగ్యంతో మృతి చెందిన ఆశాల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. శెట్టిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద చేపట్టిన ధర్నాను మెడికల్ ఆఫీసర్ లీలావతి హామీతో విరమించామని అన్నారు.



# బద్వేల్ మున్సిపాలిటీ స్పెషల్ అధికారిగా ఆర్డీవో చంద్రమోహన్



**బద్వేల్ మేజర్ న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ స్పెషల్ అధికారిగా బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రభుత్వం జారీ చేసిన G.O.Rt.NO.284, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ ఉత్తర్వుల ప్రకారం బద్వేల్ రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ బద్వేల్ పురపాలక సంఘానికి స్పెషల్ ఆఫీసర్‌గా నియమించడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్చం అంద జేశారు.

# టిడిపి రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శికి సత్కారం



**కలకడ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసినటువంటి సిబ్బాల చంద్రమోహన్ (చిట్టి)ని ఏపీ ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, గిరిజన యానాది సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్ నేడు కలకడ మండలం కోన గ్రామం నందు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి దృశ్యాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ బీసీ వర్గానికి చెందిన సిబ్బాల చంద్రమోహన్‌కి టిడిపిలో కీలకమైన పదవి రావడం బలహీన వర్గాల ప్రజల సంతోషదగ్గ విషయమని భవిష్యత్తులో సిబ్బాల చంద్రమోహన్ మరిన్ని ఉన్నత పదవులు అవరోధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల ప్రజల అభివృద్ధికి తోడ్పాటు అందించి బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలవాలని వీరు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోన మాజీ సర్పంచ్ గుద్దిటి త్యాగరాజు, టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాదు రామాంజులు, పాలకుంట చౌడప్ప, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం స్థానిక శ్రీ శక్తి భవన్ నందు డ్వాక్రా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ పి జి బి వేముల బ్రాంచ్ మేనేజర్ జయ చంద్రుడు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా డ్వాక్రా సంఘాలకు 2 కోట్ల 50 లక్షలు రుణాలు మంజూరు చేశామని రుణాలు పొందిన సంఘాలు 100% చెల్లింపు చేయడం ద్వారా మరిన్ని రుణాలు పొందవచ్చని తెలిపారు. వెలుగు డిఆర్డిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ రుణ సదుపాయం పొందిన ప్రతి సభ్యురాలు స్థిరమైన జీవనోపాధిని ఏర్పాటు చేసుకోవాలని నెలవారి ఆదాయ వనరులను పెంచడం ద్వారా పేదరికం ను జయించవచ్చని తెలిపారు. తదనంతరం బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరులో చురుకుగా పనిచేసిన కమ్యూనిటీ కోఆర్డినేటర్ నాగేశ్వరి గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు గంగాభవాని మల్లీశ్వరిలను ఏపీజీబీ బ్యాంకు తరపున శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ లు జ్యోతి జయపాల్ హరికృష్ణ గంగరాజు, బ్యాంకు ఆఫీసర్ తేజ, మండల సమాఖ్య అకౌంటెంట్ చిన్న రెడ్డి మండల వ్యాప్తంగా గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు డ్వాక్రా సంఘాలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం స్థానిక శ్రీ శక్తి భవన్ లో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు డి ఆర్ డి ఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ భారత దేశం సమాజం లో అజ్ఞానము అనే చీకటిని ప్రారదోలి విజ్ఞాన జ్యోతులను నింపడంలో చదువుల తల్లి సావిత్రిబాయి చేసిన సేవలు అత్యంత స్లాగా నియమైనవని కొనియాడారు. మహిళా విద్యా మచ్చు కైనా కనపడని అత్యంత అట్టడుగు వర్గాలలో జ్ఞాన కాంతులను విరజిల్లాలంటే చదువు ఒక్కటే మార్గమని చదువుతో భారత దేశ దశ దిశ మార్చగలిగే శక్తి మహిళలకు చేకూరుతుందని ఆధునిక మహిళ భారత దేశ చరిత్రను తిరగరాస్తుందని ఆనాడే నిరూపించిన గొప్ప మహనీయులు సావిత్రిబాయి పూలే అని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు గంగరాజు నాగేశ్వరి జ్యోతి, జయపాల్ హరికృష్ణ గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు డ్వాక్రా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా జాతీయ సర్వీస్ అవార్డుకు చెక్కభజన గురువు గుడిమే సుదర్శన్ ఎంపిక

**కలసపాడు మేజర్ న్యూస్:** మదర్ థెరీసా జాతీయ సర్వీస్ గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా శ్రీమతి పి.వి.పి అంజనీ కుమారి సి.ఎస్సి కోర్టు సీనియర్ సూపర్నెంట్ చేతుల మీదుగా ఈ అవార్డును కలసపాడు మండలంలోని పుల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన చెక్కభజన గురువు గుడిమే సుదర్శన్‌కు అందజేశారు.కడప జిల్లా కలసపాడు మండలం పుల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన గుడిమే సంటయ్య, బాలమ్మ దంపతులకు ముగ్గురు సంతానం అందులో మొదటి సంతానం గుడిమే సుదర్శన్ చిన్నతనంలో నుండి కళా రంగాలలో ఎంతో ఇష్టమైన గ్రామీణ ప్రాంతాలలో ప్రాచీనమైన కళ చెక్కభజన, జడకోపు, కోలాటం, పండరి భజన రంగాలలో నేర్చుకోవాలని ఆసక్తితో కడప జిల్లా ఒక చెక్కభజన గురువు దగ్గర చెక్కభజనను నేర్చుకున్నారు చెక్కభజన గురువుగా ఎదిగి చాలా గ్రామాలలో, పట్టణ ప్రాంతాలలో, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో చెక్కభజన అనేక కార్యక్రమాలు నిర్వహించారు మంచి



చెక్క భజన గుర్తింపు పొందిన గురువు కు మదర్ థెరీసా జాతీయ సర్వీస్ ఫౌండేషన్ వారు చెక్క భజన గురువు గుడిమే సుదర్శన్ అవార్డు కు అందజేశారు.గుడిమే సుదర్శన్ మాట్లాడుతూ మదర్ థెరీసా జాతీయ సర్వీస్ గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాకు అవార్డు కు నాకు చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు.చెక్క భజన గురువు గుడిమే సుదర్శన్ కు అవార్డు రావడంతో పుల్లారెడ్డిపల్లి గ్రామ ప్రజలు ,పెద్దలు, బంధువులు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంపై అవగాహన సదస్సు







బద్వేల్ మేజర్ న్యూస్.. బద్వేల్ మండలము తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం పై అవగాహన సదస్సును ఆశా కార్యకర్త ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము నందు డాక్టర్ జి. రాజేష్ కుమార్ పాల్గొని ఆశా కార్యకర్తల అజెండా,. హెచ్ పి వి వ్యాక్సిన్ యొక్క ఆవశ్యకత, 14 సంవత్సరాల బాలికలకు వ్యాక్సి న్ వేసే విధానము మరియు . అమ్మాయికి వివాహ వయసు గురించి బ్యాలన్స్ డైట్ గురుంచి బాడీ మాస్ ఇండెక్స్ గురించి, ప్రెగ్నెన్సీ కిట్స్ చైల్డ్ మ్యారేజసెస్ గురించి టీబీ గురించి రొటీన్ వ్యా క్సిన్ గురించి ఆశా కార్యకర్తల కు మరయు ఆరోగ్య కార్యకర్తలు కు సిబ్బందికి సూచనలు ఇచ్చారు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మాట్లాడుతూప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయన్ కార్యక్రమం ప్రతినెల తొమ్మిది తారీకు నుండి 12 వ తారీకు లోపల జరుగును అని అదేవి ధంగా గర్భిణీ స్త్రీలందరూ వచ్చి ఆరోగ్య పరీక్షలు చేపించుకొని ఆరోగ్య స్థితిని కనుక్కొని కష్టత రమైన గర్భిణీ స్త్రీలను గుర్తించడా నికి ఆవశ్యకత ఎంతైనా ఉంటుంది కావున ప్రతి గర్భిణీ స్త్రీనిపోషకాహా రలో లేకుండా రక్తహీనత లేకుండా చూసుకొనిఆశాకార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు ఇచ్చినటువంటి ఐరన్ మాత్రలు తీసుకోవలసిన ఆవశ్య కత ఎంతైనా ఉన్నదని ఆరోగ్య విద్య ద్వారా గర్భిణీ స్త్రీలకు వివరించడమైనది. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.చంద్రవతి, విలేజి హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఆరోగ్య కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు.

# నిత్య పూజ కోనలో శుభ్రత పరిశుభ్రత : ఇంచార్జ్ ఈవో శ్రీధర్

**సిద్ధవటం, మేజర్ న్యూస్:** నిత్య పూజ కోనలో అపరిశుభ్రత ప్రాంతాలు కూలీలచే తొలగింపు చేపట్టామని ఇన్చార్జి ఈవో శ్రీధర్ తెలిపారు సిద్ధవటం మండలంలోని వంతాటిపల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో వెలసిన నిత్యపూజేశ్వరకోనలో ఫిబ్రవరి 14,15,16, తేదీ లలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృశ్య పేరుకుపోయిన అపరిశుభ్రత కూలీలచే తొలగింపు చేపడుతున్నామని ఇన్చార్జి ఈవో శ్రీధర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ కొరకై నిత్య పూజేశ్వర కోన పంచలింగాల గుడి, సన్నిధానంలో ఏర్పడ్డ ప్లాస్టిక్ వంటి పదార్థాలను కూలీలచే, తొలగింపు చేపడుతున్నామని తెలిపారు వన్యప్రాణులు దృష్టిలో పెట్టుకొని కొండ ప్రాంతాలలో నిప్పు పెట్టకూడదని వన్యప్రాణుల మనుగడ కాపాడాలని తెలిపారు ఈ



కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది చంద్ర కూలీలు పాల్గొన్నారు.

# సోమిరెడ్డి పల్లె సొసైటీ అవినీతిపై విచారణ ఏది

### -విచారణకు అడ్డుపడుతున్నది అధికారులా ప్రజాప్రతినిధులా

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్:** సహకార సంఘాల లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని బద్వేల్ తెదేపా ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డి పలు సందర్భాల్లో జిల్లా స్థాయి సమావేశాలలో అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. డిసిసి బ్యాంక్ చైర్మన్ గా మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం లో కూడా జిల్లా ఎమ్మెల్యేలు మంత్రి ఎదుట ఇదే విషయాన్ని ప్రస్తావించారు దీంతో ఎట్టకేలకు అధికారులు స్పందించి చిన్న కేశం పల్లె సొసైటీలో జరిగిన అవినీతిపై ఆధారాలు సంపాదించాక అప్పటి చైర్మన్ తో పాటు మరికొందరిని అరెస్ట్ చేశారు. దీంతోపాటు బీకోడూరు బ్రహ్మంగారి మఠం సొసైటీలో కోట్లలో నిధులు బినామీ పేర్లతో మాయమైనట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అప్పటి ప్రజా ప్రతినిధులు విచారణ జరగకుండా అడ్డుకున్నారని జనంలో ఇప్పటికీ అపోహ ఉంది. ఇప్పుడేమైందో తెలియదు కానీ బ్రహ్మం గారి మఠం మండలానికి సంబంధించి మాజీ సొసైటీ అధ్యక్షుడు స్థానిక ప్రజా ప్రతినిధి ని ఆరు నెలల క్రితం కలిసి వచ్చారని పార్టీలో చేరికకు సిద్ధమైనట్లుగా చెప్పుకుంటున్నారు దీంతో అక్కడ అభయం దొరికిందని విచారణ జరగదని అరెస్టులు ఉండవని మండల వాసులు చర్చించుకుంటు న్నారు. 2010-11 కోటి రూపాయలకుపైగా అవినీతి జరిగిందని కొద్ది రోజులు జిల్లాఅధికారులు హడావిడి చేశారు అప్పటినుంచి వైకాపా అధికారంలోకి రావడం జనం దీని గురించి మర్చిపోయారు ప్రస్తుతం చెన్నకేశవపల్లి సొసైటీ అవినీతి బయటకు రావడంతో అరెస్టు జరగడం బి కోడూరు బ్రహ్మంగారి మఠం సొసైటీలు కూడా అంతకంటే ఏమాత్రం తక్కువ అవినీతి లేదని వీటిపై సమగ్రంగా విచారణ జరిపితే ఎక్కువ నిధుల దుర్వినియోగం అరెస్టులు జరిగే అవకాశం కూడా లేకపోలేదు. సోమిరెడ్డి పల్లె సొసైటీల మీద విచారణ జరగకపోతే ప్రజలనుకుంటున్నట్టు ఆయన కలిశారు అభయమిచ్చారు ఆగిపోయిందని నమ్మే అవకాశాలు లేకపోలేదు.

# రోడ్ సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

▪ ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రాణ భద్రత ▪ సీఐ సురేష్ రెడ్డి



**కడప మేజర్‌న్యూస్ :** కడపలోని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో మంగళవారం అర్థశాస్త్ర విభాగం మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ మరియు రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సీఐ సురేష్ రెడ్డి రిసోర్స్ పర్సన్‌గా హాజరై విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై విలువైన సూచనలు,సలహాలు అందించారు, ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ సృష్టిలో అన్నిటికన్నా మానవ జీవితం ఎంతో విలువైనదని, అందువల్ల ప్రతి ఒక్కరూ తమ ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రాణం మరియు కాలం ఒకసారి పోయిన తర్వాత తిరిగి పొందలేమని, కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి జీవితాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు, వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ వేసుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు, రాత్రి సమయంలో ప్రయాణించే వారు తగిన విశ్రాంతి తీసుకొని వాహనాలు నడపాలని, స్పీడ్ బ్రేకర్ల వద్ద జాగ్రత్తగా వాహనం నడపాలని విద్యార్థులకు అవగాహనకల్పించారు,ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తేనే అందరూ సురక్షితంగా ప్రయాణించగలరని, విద్యార్థులు తాము మాత్రమే కాకుండా సమాజానికి కూడా ఈ విషయాలను తెలియజేయాలని కోరారు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాషా మాట్లాడుతూ విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ప్రతి సంవత్సరం తమ కళాశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులకు విలువైన సూచనలు అందించిన ట్రాఫిక్ సీఐ సురేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అర్థశాస్త్ర విభాగాధిపతి మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, డాక్టర్ పి. శచీదేవి లను అభినందించారు, ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సి.వి. కృష్ణవేణి, చరిత్ర విభాగ అధ్యాపకులు నాగవేణి రవిశేఖర్, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు..

# హెచ్.పి.వి టీకా ప్రచార గోడపత్రికల ఆవిష్కరణ

జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** గర్భాశయ క్యాన్సర్ నుండి కౌమారదశ బాలికలను రక్షించేందుకు ఆరోగ్య శాఖ చేపట్టిన హెచ్.పి.వి (హ్యూమన్ పాపిల్లోమావైరస్) టీకా ప్రచార పోస్టర్‌ను జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు మంగళవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో హెచ్.పి.వి టీకా ప్రచార కార్యక్రమం కింద 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్.పి.వి టీకా అందజేస్తున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు తమ కుమార్తెలను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులు,కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సి.హెచ్.సిలు),ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పి.హెచ్.సిలు) ఇతర ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు తీసుకెళ్లి టీకా వేయించు కోవాలని కోరారు.భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్.పి.వి టీకా సురక్షితమైందిగా మరియు ప్రభావవంతమైంది, ఆరోగ్యవంతమైందిగా పేర్కొన్నారు.కౌమారదశలోఉన్న బాలికల ఆరోగ్యాన్ని కాపాడటమే ఈ ప్రచార కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.అర్హత కలిగిన బాలికలు మరియు వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి టీకా పొందాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి,ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఉషశ్రీ,కలెక్టరేట్ ఏవో నాగభూషణం, మదనపల్లి, రాయచోటి, లక్కిరెడ్డిపల్లి ఎమ్మార్వోలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లె గ్రామపంచాయతీని పరిశుభ్రంగా ఉంచాలి

పంచాయతీ సెక్రెటరీ సుధీర్



**సిద్ధవటం, మేజర్‌న్యూస్;** ఒంటిమిట్ట, బ్రహ్మోత్స వాల సందర్భంగా గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకోవాలని చిరు దుకాణదారులకు అవగాహన కల్పించారు మం డలంలోని, భాకరాపేట గ్రామ సచివాలయంలో మంగళ వారం సచివాలయ సెక్రెటరీ సుధీర్ మాట్లాడుతూ మార్చి 26 నుండి ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల సంద ర్భంగా చిరు దుకాణాల వ్యాపారస్తులు, అపరిశుభ్రత లేకుండా పరిశుభ్రంగా పెట్టుకోవాలని దుకాణదారులకు తెలిపామని తెలిపారు కడప చెన్నై జాతీయ రహదారి జే ఎం జె కళాశాల నుండి మిట్టపల్లి గ్రామ సమీపము వరకు రోడ్డుకి ఇరువైపులా ఉన్న అపరిశుభ్రత పూర్తిగా తొలగింపు చేసి భక్తులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేస్తామని ప్రతి ఒక్కరూ బ్రహ్మోత్సవాలను దృష్టిలో పెట్టుకొని శుభ్రత పాటించాలని తెలిపారు.



# కోట మృత్యుంజయ రావుకు దామెర్ల రామారావు పురస్కారం

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వ విద్యాలయంలలిత కళా విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావు కు కళాతపస్వి దామెర్ల రామారావు పురస్కారం లభించింది. మచిలీపట్నం ఆర్ట్ అకాడెమీ 11 వ వార్షికోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలితరం చిత్రకారుడు ,రాజమండ్రికి చెందిన దామెర్ల రామారావు 130 వ జయంతిని నిర్వహించింది. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ కోట మృత్యుంజయ రావు కు కృష్ణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కూన రాంజీ,రిజిస్ట్రార్‌ప్రొఫెసర్ ఉషా, స్థానిక చిత్రకారులు చేతులమీదుగా దామెర్ల రామారావు అవార్డు అంద జేసి సత్కరించారు. 30 ఏళ్లుగా చిత్రకళా రంగంలో రావు చేస్తున్న కృషికి గాను ఈ అవార్డు ను అందజేశామని ఆ సంస్థ కార్య దర్శి రమేష్ తెలిపారు. తదనంతరం వైస్ ఛాన్సలర్ కూన రాం జీమృత్యుంజయ రావు, స్థానిక చిత్రకారులు, కలంకారీ హస్త కళాకారులతో సమావేశం అయి కృష్ణ యూనివర్సిటీ లో బి.ఎఫ్.ఏ కోర్సు, కలంకారీ లో డిప్లొమా కోర్స్‌లను ప్రవేశపెట్టాలను కుం టున్నామని తెలిపారు. కృష్ణ యూనివర్సిటీ వేదికగా జాతీయ స్థాయి ఆర్ట్ ఫెస్టివల్, ఎగ్జిబిషన్ నిర్వహించనున్నామని ఆ కార్యక్రమం విజయవంతానికి డాక్టర్ మృత్యుంజయరావుని సహకారం అందించాలనివారుకోరారు. మృత్యుంజయ రావు అవార్డు అందుకోవడంపట్ల విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్‌రాజశేఖర్ బెల్లంకొండ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్తా పద్మ , ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ , ఇంటాక్ కన్వీనర్ కె. చిన్నప్ప రెడ్డి , రాయలసీమ టూరిజం కార్యదర్శి కొండూరు జనార్దన రాజు, ఫైన్ ఆర్ట్స్‌విభాగంఅధ్యాపకులు వెంకటేష్, చినరాయుడు, ఈరప్ప , వాసవి, చంటి,సూరి అభినందించారు.

# మ్యాచింగ్ గ్రాంట్ విడదల చేయకపోవడం శోచనీయం

– కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా మ్యాచింగ్ గ్రాంట్ నిధులు విడుదల చేయకపోవడం శోచనీయం అని కాంగ్రెస్ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన వాటాగా విడుదల చేసిన నిధులు బ్యాంక్ ఖాతాల్లో మురుగుతూ ఉండడంపై మండిపడ్డారు. 66 కీలకమైన కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రూ.6260 కోట్లు ఆయా బ్యాంక్ ఖాతాలో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతకు ఇది పరాకాష్ట అన్నారు. అప్పులు తెచ్చుకోవడంలో ఉన్న శ్రద్ధ మ్యాచింగ్ గ్రాంట్ పై లేకపోవడం గర్హనీయ మని, ఇదేనా సంపద సృష్టి అంటే అని తులసిరెడ్డి ప్రశ్నించారు. దీంతో కేంద్రం తదుపరి విడతగా ఇచ్చే నిధులు విడుదల చేయదన్నారు. కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి కేటాయిం పులు తగ్గిపోతాయని వెల్లడించారు. ఆలస్యం చేయకుండా తన మ్యాచింగ్ గ్రాంట్ నిధులు విడుదల చేసి మొత్తం నిధులు సద్వినియోగం చేసుకుని వినియోగ ధ్రువీకరణ పత్రాలు కేంద్రానికి సమర్పించాలని తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకులు డా.సుబ్రమణ్యం, సుబ్బారెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వెంకటేషు, రమణ, నాగ రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ట బందోబస్తుతో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు పటిష్టమైన బందో బస్తు ఏర్పాట్లు చేపట్టారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించారు. పరీక్షల సెంటర్ల వద్ద సిఐ లు, ఎస్ఐ లతోపాటు,పోలీస్ సిబ్బందిని నియమించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. సెంటర్ల వద్ద మొబైల్ ఫోన్లు ,ఎలక్ట్రానిక్ పరికరాలు, తీసుకురాకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించారు . ప్రశ్నపత్రాల రవాణా భద్రతా పరంగా ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు. సెంటర్ల పరిసర ప్రాంతాలలో అనుమానస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు ,సంఘటనలు తలెత్తకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ సూచించారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

డాక్టర్ పి.ఓబులేసు



**చాపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున ఆశా కార్యకర్తల మీటింగ్ డాక్టర్ పి. ఓబులేసు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఓబులేసు ఆశా కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ "బాలికల విద్యా, ఆహారం , సరి అయిన వివాహానికి సరి అయిన వయస్సు " అనే అంశాల గురించి వివరంగా ఆశా కార్యకర్తలకు, ఎఎన్‌యంలకు వివరంగా తెలియజేశారు. బాలికలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, వ్యాయామం చేయడం నేర్చుకోవాలని, ప్రతి రోజు పరిశుభ్రత పాటించాలని, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలన్నారు. టీనేజ్ బాలికలు గర్భం ధరించకూడదని, బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల వారికి తెలియకుండానే అనారోగ్యం చుట్టుముట్టి ఇబ్బందులకు గురి అవుతారని డాక్టర్ ఓబులేసు తెలియజేశారు. గర్భస్థ శిశువు ఆడ లేక మగ అని తెలుసుకోవడం చట్టరీత్యా నేరమన్నారు.ఈ కార్యక్రమంలోఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య. సూపర్స్ ప్రసాద్, భవాని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# జేసీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ

**పులివెందుల మేజర్‌న్యూస్:** కడప జిల్లా జాయింట్ కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ శనిధి మీనాని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల జిల్లా జేసీగా బాధ్యతలు చేపట్టిన నిధి మీనా కి ఈ సందర్భంగా ఎం.ఎల్.సి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ భేటీలో జిల్లాలోని పలు ప్రజా సమస్యలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా డీసీఎంఎస్ చైర్మన్.జయప్రకాష్ నారాయణ బాబు పాల్గొన్నారు.



# పేద ప్రజల ఆరోగ్యానికి కొండంత అండ



### కడపలో భారీగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కడప ఎమ్మెల్యే మాధవి

**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** పేద ప్రజల ఆరోగ్యానికి కొండంత అండ సీఎం సహాయనిధి అని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం అనారోగ్య సమస్యలతో పోరాడి, భారీ వైద్య ఖర్చులతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితులకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. 82 మంది లబ్ధిదారులకు మం జూరైన సుమారు రూ. 79,79,695 విలువైన చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల అత్యంత బాధ్యతతో వ్యవ హరిస్తోంది. వైద్య ఖర్చుల భారంతో కుంగిపోతున్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిది ద్వారా అందుతున్న ఈ ఆర్థిక సాయం ఒక గొప్ప వరమని అన్నారు. గతంలో వైద్యం కోసం చేసిన అప్పుల నుండి ఈ నిధులు బాధితులకు ఉపశమనం కలిగిస్తాయని, కష్టకాలంలో ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని భరోసా ఇచ్చారు. తమ కష్టాన్ని గుర్తించి ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకి లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలో విద్యార్థిని సువర్ణ ప్రథమ స్థానం



### ఎస్‌కేఆర్ మహిళా కళాశాలకు మరో గౌరవం..

**కడప మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని ఎస్.కె. ఆర్, ఎస్.కె.ఆర్ కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) బోటనీ విభాగానికి చెందిన తృతీయ సంవత్సరం విద్యార్థిని టి. సువర్ణ రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు, కడప ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోటనీ విభాగం ఆధ్వర్యంలో ఈకో ఇన్నోవేషన్ ఆఫ్ వికసిత్ భారత్ – ఉమెన్ రోల్ ఇన్ సస్టైనబుల్ టెక్నాలజీ అనే అంశంపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో సువర్ణ తన ప్రతిభను ప్రదర్శించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ పోటీలో విజేతగా ఆమెకు రూ. 5,000 నగదు బహుమతి అందించారు, బోటనీ విభాగాధిపతి డాక్టర్ పి. సుబ్రమణ్యం సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో సువర్ణ ఈ విజయాన్ని సాధించినట్లు కళాశాల అధికారులు తెలిపారు, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేముల సలీం బాషా మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థినులు చదువులోనే కాకుండా రాష్ట్ర స్థాయి సృజనాత్మక పోటీల్లో కూడాప్రతిభకనబరచడం గర్వకారణమని అన్నారు,




పర్యావరణ హిత సాంకేతికతలో మహిళల పాత్రపై సువర్ణ తన వ్యాసంలో వ్యక్తం చేసిన అభిప్రాయాలు ప్రశంసనీయమని ఆయన అభినందించారు, ఈ కార్యక్రమంలో బోటనీ విభాగాధిపతి డాక్టర్ పి. సుబ్రమణ్యం, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సి.వి. కృష్ణవేణి, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని సువర్ణను అభినందించారు..

# సకాలంలో జరగని ధాన్యం కొనుగోళ్లు

### ఉప ఎంపీపీ నారాయణరెడ్డి

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి ఉంటే రైతులకు ప్రయోజనకరంగా ఉండేదని ఉప ఎంపీపీ నారాయణ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిషత్ సభా భవనంలోమండల సర్వసభ్య సమావేశాన్ని ఉప ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఉప ఎంపీపీ మాట్లాడుతూశనగ పంట ధాన్యాన్ని చాలా మంది రైతులు ఇళ్లల్లో ఉంచలేని పరిస్థితి కారణంగా అమ్మకాలు సాగించారన్నారు ప్రస్తుతం ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు ఉపయోగ పడడం లేదన్నారు పంట చేతికి వచ్చే సమయానికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఉంటే రైతులకు ప్రయోజనం కలిగి ఉండేది అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు వచ్చే వరి పంట ధాన్యం రైతులకు చేతికి రాకమునుపే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ సమావేశం అజెండా ప్రకారం అన్ని శాఖలఅధికా రులు ప్రజా ప్రతినిధులు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మండల వ్యవ సాయ శాఖ ఏవో శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు మార్కెట్ యార్డులో శనగ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఆర్‌డబ్ల్యుఎస్‌డీఈ మోహన్ మా ట్లాడుతూ తాగునీటి ఎద్దడి ఉత్పన్నం కాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు ఐసిడిఎస్ రూరల్ సిడిపిఓ అరుణ కుమారి మాట్లాడుతూ అంగన్



వాడి కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం కొత్త అంగన్ వాడి కేంద్రాల భవనాలను నిర్మించడం జరుగుతుందన్నారు చాపాడు కెసి కెనాల్ ఏఈ ఆశాజ్యోతి మాట్లాడుతూ మార్చి నెలకి వరకు సాగునీరు విడుదల చేయడం జరుగుతుందన్నారుఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రతాప్ హౌసింగ్ ఏఈ శేఖర్ విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ పశువైద్యాధికారి శివజ్యోతి మైలవరం కెనాల్ ఏఈ లలిత రెవెన్యూ ఇన్ స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి అశోక్ కుమార్ ఇతర మండల స్థాయి అధికారులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు

# సమన్వయంతో మున్సిపాలిటీపై టిడిపి జెండా ఎగరేద్దాం

- సమన్వయంతోనే సమస్యలపరిష్కారం
- వార్డు వార్డుకు టిడిపిని తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదే
- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్‌మోహన్‌రాజు

**రాజంపేట,మేజర్‌న్యూస్;** రాజంపేట మున్సిపాలిటీలో అందరి సమిష్టి కృషి సమన్వయంతో టిడిపి జెండా ఎగరేద్దాం అని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. మంగళవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో చమర్తి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ పలు సమస్యల గురించి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో చర్చించి అనంతరం వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే విధంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి గొప్ప నాయకులు,కార్యకర్తలు ఉన్నారని,వార్డు వార్డుకు



వెళ్లి సమన్వయంతో ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో మున్సిపాలిటిపై టిడిపి జెండా ఎగరవేద్దామని నాయకులకు కార్యకర్తలకు చమర్తి దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలకు అండగా ఉంటానని,వారికి మద్దతుగా ఉండేలా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ సి సుధాకర్,రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,పార్లమెంట్ అధికార ప్రతినిధి దంతం శివప్రసాద్, దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మంద శ్రీనివాసులు,క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నూగల రమేష్,వార్డు అధ్యక్షులు బూత్ కన్వీనర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరల్డ్ గ్లోకోమా వీక్ సందర్భంగా అవగాహన కార్యక్రమం




**పుల్లంపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పుల్లంపేటలో వరల్డ్ గ్లోకోమా వీక్ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్లోకోమా వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేత్ర వైద్యాధికారి పి. ఓబులేసు ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పీలు, ఆశా కార్యకర్తలకు గ్లోకోమా వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శేఖర్ మాట్లాడుతూ గ్లోకోమాపై ప్రజలకు అవగాహన చాలా అవసరమన్నారు. గ్లోకోమా అనేది కంటి నాడిని దెబ్బతీసే ప్రమాదకర కంటి వ్యాధి అని, కంటి లోపల ఒత్తిడి పెరగడం వల్ల ఈ వ్యాధి ఏర్పడుతుందని తెలిపారు. ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవడం వల్ల దీనిని "నిశ్శబ్దంగా చూపును దొంగిలించే వ్యాధి"గా పిలుస్తారని పేర్కొన్నారు. ముందుగానే గుర్తిస్తే చికిత్స ద్వారా చూపును కాపాడుకోవచ్చని, ముఖ్యంగా 40 సంవత్సరాల పైబడిన వారు, డయాబెటిస్ లేదా బీపీ ఉన్నవారు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మండల కేంద్రంలోని ప్రధానవీధుల్లోఅవగాహన ర్యాలీ నిర్వహించారు. కంటి ఆరోగ్యం పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాజా. సుబ్బారెడ్డి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందుకు హాజరైన ముక్కా సాయి వికాస్ రెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు పట్టణంలోని నూరని మసీదు వద్ద నిర్వహించిన రంజాన్ మాసం ప్రత్యేక ఇఫ్తార్ విందుకు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ , కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి హాజరయ్యారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు, అబ్దుల్ రహమాన్ ఆహ్వానం మేరకు విచ్చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ పర్వదినం యొక్క ప్రాముఖ్యతను ప్రస్తావించారు. సమాజంలో సౌహార్దం, సోదరభావం పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోకల మని మౌలా పఠాన్ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సెక్రటరీలు బాధ్యతగా పనిచేయాలి

### – ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మండలం ఎంపీడీవో కార్యాలయం నందు గ్రామ పంచాయతీ సెక్రటరీలతో ఎంపీడీవో తాజ్ మస్రూర్ ఏర్పాటు చేసిన సమీక్షా సమా వేశానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరై పరిస్థితులు అరా తీశారు. మంగళవారం మండలంలోని గ్రామ పంచాయతీల్లో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి,ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి పనులు గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలం ప్రారంభమైన దృష్ట్యా త్రాగునీటి సమస్యరాకుండాచూడాలని, దోమలునియంత్రణకుచర్యలుతీసుకోవాలన్నారు. గ్రామాల్లో రోడ్లు,మురికినీటి కాలువలుతో ఇబ్బందిలేకుండాచూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల,సెక్రటరీలు పాల్గొన్నారు.



## దివ్యాంగ చిన్నారులకు దుస్తులు పంపిణీ

– దాతల సహకారం ఎనలేనిది



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక భవిత దివ్యాంగుల కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు రంజాన్ తోఫా కింద దాత సంఘమిత్ర అధ్యక్షుడు సిరాజుద్దీన్ దుస్తులు పంపిణీ చేశారు. మంగళవారం రానున్న రంజాన్ పండుగ సందర్భంగా దాత కుమారుడైన మహమ్మద్ రఫీ చేతుల మీదుగా దుస్తులను పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్, ప్రముఖ వైద్యుడు డా.ఎస్ఎఫ్ బాషా, ఫిజియోథెరపీ వైద్యుడు డా. ఆనంద్‌లు హాజరైచిన్నారులపట్లఅభినందించారు. అలాగే ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల ప్రేమ, ఆప్యాయత కలిగి దాతల సహకారం ఎనలేనిదన్నారు. ఎల్లవేళలా వీరి పట్ల సహాయ సహకారాలు అందించే విధంగా దాతలు ముందుకు రావాలని కోరారు. అంతేకాకుండా వైద్యులు డా.షాహీన్, చిన్నారులకు వేసవివిద్యప్తా వాటర్ బాటిల్స్, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పీలు యశోద, సుజాత, సిజివి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్‌గా ఆర్డీవో చిన్నయ్య



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలో మార్చి 17 నుంచి మున్సిపాలిటీ గడువు ముగిసిన నైపధ్యంలో ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్లను నియమించింది అందులో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న చిన్నయ్యను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారంఉత్తర్వులుజారీచేసింది. మున్సిపాలిటీ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయనకు ఈ అదనప బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం అప్పగించినట్లు జిల్లా ఉన్నతాధికారులు తెలిపారు.

## సీఐ శ్రీరామ్‌ని కలిసిన స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణ సీఐగా విచ్చేసిన శ్రీరామ్ ని మంగళవారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం కలిసి స్నేహిత అమృత హస్తం సేవాసమితి సేవలను వివరించారు. సీఐ శ్రీరామ్ మాట్లాడుతూ మీతో పాటు నేను ప్రతి సేవా కార్యక్రమాలలో ఒక సామాజిక బాధ్యత గా పాల్గొంటానని సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేద్దాం అని సీఐ శ్రీరామ్ సేవాసమితి బృందాని అభినందించారు . అనంతరం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్,డైరెక్టర్ లు చాంద్ బాషా, రాజా ల చేతులమీదుగా దుశ్శాలువాతో సత్కరించారు.

## విద్యార్థులకు మహిళల భద్రత, బాలికల హక్కులు,చట్టపరమైన రక్షణలపై అవగాహన

**కడప,రిమ్స్ మేజర్‌న్యూస్ :** జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి శ్రీమతి పి. రమాదేవి ఆదేశాల మేరకు వై.యస్.ఆర్. కడప జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ఖాజీపేట బాలికల హై స్కూల్‌లో విద్యార్థులకు మహిళల భద్రత, బాలికల హక్కులు మరియు చట్టపరమైన రక్షణలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, హ్యూమన్ చైన్ సిహెచ్ ఎల్ కమ్యూనిటీ లీడర్స్), పాక్సో చట్టం పిఓ సిఎస్ఓ ఆక్ట్ బాల్య వివాహాల నివారణ, మహిళల హెల్ప్‌లైన్, చైల్డ్ హెల్ప్‌లైన్ మరియు వన్ స్టాప్ సెంటర్ అందించే సేవలపై



విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వై.యస్.ఆర్. కడప జిల్లా వన్ స్టాప్ సెంటర్‌కు చెందిన లీగల్ కౌన్సిలర్ ఉమాదేవి, ఎస్ఐ జ్యోతి మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు చట్టాల గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే హ్యూమన్ చైన్ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యాన్ని వివరించారు.బాల్యవివాహాలుచట్టపరంగా నేరమని, అలాంటి సంఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళలు మరియు పిల్లలు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకునేందుకు మహిళల హెల్ప్‌లైన్ (181) చైల్డ్ హెల్ప్‌లైన్ (1098) సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.హింసకు గురైన మహిళలకు వన్‌స్టాప్‌సెంటర్‌ద్వారా న్యాయ సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ తాత్కాలిక ఆశ్రయం వంటి సేవలు అందించ బడుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణలో ఘనంగా ఈకిడ్జ్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారంనిర్వహించినఈకిడ్జ్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ఊహించని విధంగా సాగిందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు తమ విద్యా ప్రగతి,ప్రాజెక్టులు, నైపుణ్యాలువార్షిక అభ్యాస ఫలితాలను తల్లిదండ్రుల ముందుంచి వివరించారు.ఈ కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడం మరియు తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా విద్యా ప్రగతిని పంచుకోవడం జరిగింది.ప్రతి విద్యార్థి తన పోర్ట్‌ఫోలియోను వివరించి,సంవత్సరం





పొడవునా నేర్చుకున్న విషయాలను ప్రదర్శించాడు.ఈ సందర్భంగా నారాయణ స్కూల్స్ ఏజీఎం ఫణి కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్,ప్రెజెంటేషన్ స్కిల్స్ మరియు బాధ్యతాయుత భావాన్ని పెంపొందించేందుకు ఈ విధమైన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.తల్లిదండ్రులు కూడా విద్యార్థుల ప్రతిభను ప్రశంసించి,పాఠశాల నిర్వహణకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నాంది పలికిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ఆంజనేయులు,కో–ఆర్డినేటర్ తహసీన్, జ్యోతి,రెడ్డి శేఖర్,వైస్ ప్రిన్సిపాల్ నాగమణి,రూబీ, రోజా, జయ చంద్ర,ఏఓ ఆంజనేయులు మరియు ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జనాభా ఆదాయం ప్రాతిపదికన పంచాయతీల విభజన

11 పంచాయతీలు రూరల్ అర్బన్ పంచాయతీలుగా గుర్తింపు

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** గ్రామ పంచాయతీల స్వయం పాలన దిశగా ప్రభుత్వం అడుగులు వేసింది ఆయా గ్రామపంచాయతీలు అవసరమైన నిధులను సమకూర్చుకొని పరిపాలన చేసేలా పలు మార్పులు చేశారు ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీలలో జనాభా మరియు ఆదాయం వారీగా గ్రామపంచాయతీల విభజన. చేస్తూ పంచాయతీరాజ్ శాఖఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 11 పంచాయతీలను ముఖ్యంగా మండల హెడ్ క్వార్టర్లుగా ఉన్న గ్రామ పంచాయతీలను రూరల్ అర్బన్ పంచాయతీలుగా మార్పు చేశారు. ఇందులో సోమిరెడ్డిపల్లెచెన్నూరు కాజీపేట నాగిరెడ్డిపల్లె పోరుమామిళ్ల చౌటుపల్లి గోపవరం కొత్తపల్లి సోములవారిపల్లి టి సుండుపల్లి వేంపల్లి ఉన్నాయిఇవి కాకుండా గ్రేడ్ వన్ పంచాయతీలుగా 103 గ్రేడ్2 పంచాయతీలుగా 154 గ్రేట్ 3 పంచా యతీలుగా 351గా విభజిస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పదివేల జనాభా ఉండి కోటి రూపాయలు ఆదాయం ఉన్న పంచాయతీలను అర్బన్ పంచాయతీలుగా 3000 నుంచి 10000 జనాభా కోటిరూపాయలలోపల ఆదాయం ఉన్న మండల హెడ్ క్వార్టర్స్ గ్రేడ్ వన్ పంచాయతీలుగా 2000 జనాభా ఉన్న పంచా యతీలను గ్రేడ్2 గాను 2000 లోపల జనాభా ఉన్న గ్రామ పంచాయతీలను గ్రేడ్ 3 గ్రామపంచా యతీలుగా విభజిస్తూఅందుకు అనుగుణంగా సిబ్బందిని మార్పులు చేర్పులు చేయనున్నట్లు పంచాయతీ రాజ్ కమిషనర్ శశిభూషణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. బ్రహ్మంగారి మఠం మం దలంలో సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ రూరల్ అర్బన్ గ్రామ పంచాయతీగా పలుగురాళ్లపల్లె రేకల కుంట్ల మల్లేపల్లి గ్రేడ్ 1గా దిరసవంచ ముదుమాల చౌదరి వారిపల్లెపంచాయతీలుగ్రేడ్2 పంచాయ తీలుగా డి నేలటూరు గొల్ల వీడునాగిశెట్టిపల్లెతోట్లపల్లి పంచాయతీలు గ్రేట్ థ్రీగా విభజిస్తూ ఉత్తర్వులు వచ్చాయి

## మహిళా విద్యకై సావిత్రిబాయి పూలే కృషి అమోఘం

– కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఘనంగా వర్ధంతి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు మంగళవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని మహారాష్ట్రలో 1831 జనవరి 3న సావిత్రిబాయి పూలే జన్మించారని,1897 మార్చి 10న మరణించారన్నారు.భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినిగా,బాలికల విద్య కోసం పాటుపడిన వ్యక్తిగా,బాల్య వివాహాలు నిషేధం,వితంతు పునర్వివాహాలు,అంటరానితనం నిర్మూలన,సాంఘిక దురాచారాల నిర్మూలన, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం, మహిళా హక్కుల కోసం ముందుండి భర్త జ్యోతిరావు పూలేకి తోడుగాఅనేక కార్యక్రమాలు నిర్వహించారని,సొంతంగా పాఠశాల ఏర్పాటు చేసి బాలిక విద్యను ప్రోత్సహించారు.అలాంటి వారిని



గుర్తుచేసుకొని వారి అడుగుజాడల్లో నడవడం అందరి బాధ్యత అని విద్యార్థులకు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ విశ్వలత మరియు సిఆర్పి శ్రీని వాసులు, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## మదర్ థెరీసా జాతీయ సర్వీస్ అవార్డుకు చెక్కభజన గురువు ఓబిలి వెంకటసుబ్బయ్య ఎంపిక

**నందలూరు మేజర్‌న్యూస్:** మార్కాపురం జిల్లా మార్కాపురం పట్టణంలో గొల్ల సత్యనారాయణ కళ్యాణమండపంలో మదర్ థెరీసా జాతీయ సర్వీస్ గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా శ్రీమతి పి.వి.పి అంజనీ కుమారి సి.ఎస్సి కోర్టు సీనియర్ సూపరింటెంట్ చేతుల మీదుగా ఈ అవార్డు ను చెక్కభజన గురువు ఓబిలి వెంకటసుబ్బయ్య కు అందజేశారు పెనుగులు తిరుపతి జిల్లా పెనగలూరు మండలం నల్లపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓబిలి వెంకటసుబ్బయ్య చిన్నతనంలో నుండి కళా రంగాలలో ఎంతో ఇష్టమైన గ్రామీణ ప్రాంతాలలో ప్రాచీనమైన కళ చెక్కభజన, జడకోపు, కోలాటం, పండరి భజన రంగాలలో నేర్చుకోవాలని ఆసక్తితో కడప జిల్లా చెక్కభజనగాన కోకిల గురువు నాయన పల్లి ఓబులేసు దగ్గర 2000 సంవత్సరంలో చెక్కభజనను నేర్చుకున్నారు 2003 నుండి చెక్కభజన గురువుగా ఎదిగి చాలా గ్రామాలలో, పట్టణ ప్రాంతాలలో, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో చెక్కభజన కళా రంగాలలో మంచి గుర్తింపు పొందిన గురువుగా మదర్ థెరీసా జాతీయ సర్వీస్ ఫౌండేషన్ వారుచెక్కభజనగురువుఓబిలి వెంకటసుబ్బయ్య అవార్డుకు ఈఅవార్డునుఅందజేశారు.ఓబిలి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ మదర్ థెరీసా జాతీయ సర్వీస్ గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాకు అవార్డు కు నాకు చాలాసంతోషంగా ఉందని ఈ అవార్డు పట్ల నా చెక్కభజన గురువు ఓబులేసు అడుగుజాడలలో నడుస్తూ ఆయన



పేరు ప్రతిష్ఠలను కళా రంగాలలో ముందుకు తీసుకెళ్తానని అని తెలిపారు చెక్క భజన గురువు ఓబిలి వెంకటసుబ్బయ్యకు అవార్డు రావడంతో నల్లపురెడ్డిపల్లి గ్రామ ప్రజలు ,పెద్దలు, బంధువులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఆర్ఎస్‌యు ప్రత్యేక సంచిక ఆవిష్కరణ...



### ఆర్ఎస్‌యు ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన అన్నమయ్య జిల్లా డీఈవో సుబ్రహ్మణ్యం..

**కడప మేజర్‌న్యూస్ :** రాయచోటి కేంద్రంలోని గర్ల్స్ హై స్కూల్ ప్రాంగణంలో రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ రూపొందించిన ప్రత్యేక సంచిక ను అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం చేతుల మీదుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు విద్యార్థి సంఘం నిత్యం విద్యార్థుల సమస్యల పరిష్కార సాధన కోసం పోరాడుతుందని పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని శాంతియుతంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేసినటువంటి చరిత్ర ఆర్ఎస్యు విద్యార్థి సంఘందని అన్నారు. ఈ మధ్యకాలంలో విద్యార్థులు ఎదుర్కొన్న అనేక సమస్యల పైన శాంతియుతంగా ప్రభుత్వ అధికారులు దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంగా అనేక పోరాటాలు చేసేటువంటి ఘనత ఆర్ ఎస్ యు తీసుకుందని వారు అన్నారు. అందులో భాగంగానే నేడు జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం చేతుల మీదుగా రూపొందించిన ప్రత్యేక సంచిక ఆవిష్కరించడం చాలా సంతోషకం మన్నారు. ఈ ప్రత్యేక సంచికలో నేడు జరుగుతున్న విద్యా విధానాలు పైన. ఆర్టికల్స్ తో పాటు అనేక అంశాలు ఈ సంచికలో ఉన్నాయని కావున ప్రతి ఒక్కరు ఈ సంచికను చదవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్స్ కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్య సంరక్షణ కోసం హెచ్‌పివి వ్యాక్సిన్

### హెచ్‌పివి వ్యాక్సిన్ అవగాహన పోస్టర్ను ఎమ్మెల్యే విడుదల



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** బాలికల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం అందిస్తున్న హెచ్‌పివి వ్యాక్సిన్ను వినియోగించుకోవాలని కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారిమాధవిపెడుతున్నారు. ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో మంగళవారం వ్యాక్సిన్ అవగాహన గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ మహిళలఆరోగ్యంపట్ల కూటం ప్రభుత్వం ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తుందని, భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ముప్పును తప్పించేందుకు హెచ్‌పివి వ్యాక్సిన్ రక్షణ కవచం అన్నారు. 14 ఏళ్ల బాలి కలందరికీ ఈటీకానుఇప్పించడంద్వారావారిని ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని, ప్రభుత్వం ఉచితంగాఅందిస్తున్న ఈసువర్ణఅవకాశాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి, ప్రతి బాలికకు టీకా అందేలా చూడాలని ఆమె కోరారు.

# దండి మార్చ్ పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మాదక ద్రవ్యాలు నిర్మూలనకై వి బ్రాంట్స్ ఆఫ్ కలాం సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12 వ తేదీ చేపట్టిన దండి మార్చ్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మంగళవారంస్థానిక నెహ్రూరోడ్డులోని ఆయన కార్యాలయంలోఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీమునిసిపల్‌ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, టీడీపీజిల్లా అధికారప్రతినిధి ఘంటసాలవెంకటేశ్వర్లు, సీనియర్ నేతలు ఉప్పు మల్లిఖార్జున,కొండయ్య,సోమాతిరుమలేష్,సంస్థప్రతినిధులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన గిరిజన బాలికకు జిల్లా యంత్రాంగం అండగా



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బరాయుడు లు తప్పిపోయి సురక్షితంగా చేరిన గిరిజన బాలిక పూజ కుటుంబానికి అండగా నిలిచారు. మార్చి 3న తప్పిపోయిన బాలికను పోలీసులు గుర్తించి కుటుంబానికి అప్పగించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బాలిక పూజతో పాటు ఆమె సోదరుడికి తలో 50 వేల రూపాయల చొప్పున మొత్తం లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్ ప్రకటించారు. వీరికి గురుకుల పాఠశాలలో ఉచిత విద్య, వసతి కల్పించాలని అధికారులను వారు ఆదేశించారు. పోలీసు శాఖ తరఫున ఎస్పీ 10 వేల రూపాయల నగదు, నూతన వస్త్రాలను అందజేసి కుటుంబానికి భరోసా కల్పించారు.

# దండపాణి వారి రైమాండ్స్ క్లాత్ షో రూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కొర్రపాడు రోడ్డు ఎస్.ఎస్. మాల్ నందు దండపాణి వారు ఏర్పాటు చేసిన నూతన రైమాండ్స్ క్లాత్ షో రూమ్ ప్రారంభోత్సవంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీ.ఎం సురేష్ నాయుడు, రాష్ట్ర షేక్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ వీ.ఎస్ ముక్తియార్, ప్రముఖ వ్యాపారవేత్త బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు,మాజీమార్కెట్ యార్డ్ చైర్మన్‌మారుతిప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, ఈ.వి. సుధాకర్ రెడ్డి, చీమల రాజశేఖర్ రెడ్డి, వీర కుమార్ రెడ్డి,శివారెడ్డి పాల్గొన్నారు. కాగా ఈ సందర్భంగా కామరాజు శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ తమవద్ద ప్రస్తుతం 14 అతిపెద్ద కంపెనీల వస్త్రాలు 400 నుండి 7000 రూపాయల వరకు ధరతో అందుబాటులో వున్నాయని వివరించారు.

# బహిరంగ వేలం పాటలో మేజర్ పంచాయతీకి 32,16000 ఆదాయం



**కలికిరి మేజర్‌న్యూస్ :** కలికిరి గ్రామపంచాయతీలో నిర్వహించిన బహిరంగ వేలం పాటలో పంచాయతీకి 32 లక్షల 16 వేలు ఆదాయం లభించినట్లు ఈవో అశోక్ తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కలికిరి మేజర్ పంచాయతీ పరిధిలోని వివిధ ఆదాయ వనరులకు బహిరంగ వేలం పాటలు మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం నందు ఈవో అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలం ప్రక్రియ పంచాయతీ అభివృద్ధి అధికారి జి. అశోక్, ఎంపీడీవో భానుమూర్తి, మరియు కలికిరి అభివృద్ధి కమిటీ చైర్మన్ రెడ్డివారి యోగేష్ రెడ్డి సమక్షంలో నిర్వహించబడింది. ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించిన ఈ వేలంలో 20 మంది వ్యాపారస్తులు డిపాజిట్లు చెల్లించి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేలం పాటలో వారపు సంత: రూ. 24,00,000 పి అశోక్ కుమార్ రెడ్డి,కూరగాయల మార్కెట్ రూ. 2,92,000 జి. అశోక్, ప్రైవేటు బస్టాండ్ రూ. 3,86,000 షహీర్,మాంస విక్రయశాల (జంతు వధ) రూ. 85,000 ఎస్. ఖాదర్ బాషా, మినరల్ వాటర్ ప్లాంట్ 53000 కు వై రాజారెడ్డి పాడుకున్నారు. ఇందులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కలికిరి పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. పంచాయతీ అభివృద్ధికిఈవేలంద్వారా గణనీయమైన ఆదాయం చేకూరిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఎంపీడీవోవినయ్‌కుమార్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌ఎల్లయ్య, రెడ్డప్ప రెడ్డి, ఉత్తన్న, సుఫీ, శంకర, చంద్ర తదితరులు పాల్గొన్నారు

# కూటమి నాయకుల ప్రోత్సాహంతో వైసిపి నాయకులై లక్ష్యంగా తప్పుడు కేసులు

### బద్వేల్ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలోని వైసిపి నాయకులు కార్యకర్తలపై కూటమి నాయకుల ప్రోత్సాహంతో వైసిపి నాయకులై లక్ష్యంగా తప్పు డు కేసులు పెట్టి రానున్న స్థానిక సంస్థలలో గెలుపొందాలని లక్ష్యంతో వైసిపి నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బద్వేల్ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి తెలిపారు. బద్వేల్ సబ్ జైలులో రిమాండ్‌లో ఉన్న జడ్పిటిసి వంకల చిన్న పోల్‌రెడ్డిని మంగళవారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు పెరిగిపోయాయని ఆక్షేపించారు. ఒక కేసు తర్వాత మరో కేసు నమోదు చేస్తూ పార్టీ నాయకులను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇలాంటి వేధింపులు కొనసాగడం ప్రజా స్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఎన్నికల ముందు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ "రెడ్ బుక్"లో వైఎస్ఆర్సీపీ నాయకుల పేర్లు నమోదు చేసుకున్నామని చెప్పినట్టుగా ఇప్పుడు అదే విధానాన్ని అమలు చేస్తూ ముఖ్యమంత్రి , మంత్రి లోకేష్ రాజకీయ కక్షతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బద్వేల్ నియోజకవర్గంలో కూడా స్థానిక కూటమి నాయకుల ప్రోత్సాహంతో వైఎస్ఆర్సీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు బనాయిస్తున్నా రని ఆయన ఆరో పించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయంగా బలహీనపరచాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపడుతు న్నారని పేర్కొన్నారు. జడ్పిటిసి పోల్ రెడ్డిపై నమోదైన కేసు కూడా ఇదే కుట్రలో భాగమనిఆయ న అన్నారు. 2011లో జరిగిన సొసైటీ వ్యవహారంపై అప్పట్లోనే విచారణలు పూర్తై డబ్బులు కూడా తిరిగి చెల్లించి నప్పిటికి దాదాపు 14 సంవత్సరాల తర్వాత అదే అంశాన్ని మళ్లీ తీసుకుని కేసు నమోదు చేయడం పూర్తిగా అన్యాయమని చెప్పారు. 2009-2014, 20142019, 20192024 వరకు మూడు ప్రభుత్వాలు మారినా ఇప్పుడు మళ్లి ఈ కేసును తెరపైకి తీసుకురావడం వెనుక రాజకీయ దురుద్దేశ్యాలే ఉన్నాయని విమర్శించారు. ఒక ప్రజాప్రతినిధి అయిన చిన్న పోల్ రెడ్డికి కనీసం నోటీసు ఇవ్వకుండా నేరుగా అరెస్టు చేసి జైలుకుతీ పంపడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని వైఎస్ఆర్సీపీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కూటమి నాయకులు మరియు వారి కుటుంబాలకు సంబంధించిన



అనేక అక్రమాల గురించి పత్రికలు, ప్రచారమాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయని,ప్రజ లు అన్నింటినీ గమనిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చినతర్వాత ఇలాంటిఅన్యాయా లకు పాల్పడిన వారిపై చట్టపరమై న చర్యలుతప్పకుండా తీసుకుంటా మని పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేసినవిషయా న్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి వంకల చిన్న పోల్ రెడ్డి త్వరలోనే బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, వైఎస్ ఆర్సీపీ నాయకులు అందరూ ఐక్యంగా నిలబడి పోరాటం కొనసా గిస్తామని ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మం లో పార్టీ మండల అధ్యక్షులు మల్లేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మరియు జిల్లా అనుబంధ విభాగాల నాయకులు మరియు పార్టీ సీనియర్ నాయకులు వంకల పెద్ద పోలిరెడ్డి, , పుత్తా శ్రీరాములు, బిజివేముల రామ సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ టైర్స్ రమణారెడ్డి, రమేష్ బాబు, వెంకటసుబ్బారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, కేశవరెడ్డి, వీరారెడ్డి, జయరాం రెడ్డి, ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 31వ తేదీన తెలుగు జర్నలిస్టుల ఫోరం ఆత్మీయ సమావేశం విజయవంతం చేయండి

### టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి

**కడప మేజర్‌న్యూస్ :** ఈనెల 31న కడపలో జరగనున్న తెలుగు జర్నలిస్టుల ఫోరం (టీజెఎఫ్) ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని టీజేఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. సోమవారం విజయవాడలోని లోటస్ ల్యాండ్ మార్క్‌లో టీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఈశ్వర్ చౌదరిని కడప జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రెడ్డయ్య, కోనసీమ ఇంచార్జ్ అశోక్, ప్రకాశం జిల్లా ఇంచార్జ్ రామ్మోహన్ రావు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, జర్నలిస్టులకు ఇంటి స్థలాల కల్పన వంటి అంశాలపై చర్చించనున్నట్లు వారు తెలిపారు. కాబట్టి రాష్ట్రంలోని జర్నలిస్టు సోదరులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కృష్ణమూర్తి కోరారు.



## స్పీడ్ బ్రేకర్ల వద్ద లైన్స్ వేయాలని సీఈకి వినతి

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** డాక్టర్ ఎం.వి.ఆర్ ఆర్టీపీపీ నుండి కొత్తపల్లి వరకు ఉన్న రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు వద్ద జీబ్రా లైన్స్ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం ఆర్టీపీపీ సీఈ వాసుదేవరావుకు వినతిపత్రంఅందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీపీపీనుండి సున్నపురాళ్లపల్లె మీదుగా కొత్తపల్లి వరకు వేసిన సిమెంటురోడ్డు ప్రజలకు, ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నప్పటికీ రోడ్డు మధ్యలో వేసిన స్పీడ్ బ్రేకర్ల వద్ద జీబ్రా లైన్స్ లేకపోవడంతో ప్రయాణి కులు ఉద్యోగులు ప్రమాదాలబారినపడుతున్నారనిగుర్తు చేశారు. ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్‌బ్రేకర్ల వద్ద జీబ్రా లైన్స్‌ఏర్పాటుచేస్తే ప్రమాదాలు నివా రించవచ్చునితెలిపారు. ఆర్టీపీపీ అధికారులుస్పందించి చర్యలు చేపట్టా లని డిమాండ్ చేశారు. ఈ విషయంపైవాసుదేవరావుస్పందించి తక్షణమే జీబ్రా లైన్స్ ఏర్పాటు చేస్తామని హామీఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీపీపీ యూనియన్ నాయకులు రమేష్, సాంబశివరెడ్డి, నారాయణరెడ్డి, భాష పాల్గొన్నారు.



## రైతులకు వెటర్నరీ కళాశాలలో సలహాలు, సూచనలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం గ్రామంలో వున్న శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాలలో పశు పోషణ విభాగం మరియు జాతీయ మాంస పరిశోధన సంస్థ, హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో రెండవరోజు అయిన మంగళవారం పాడి పశువుల పోషణలో తక్కువ ఖర్చుతో దాణా ఎలా తయారు చేసుకోవాలి మరియు బాదంపాలు పన్నీరువంటి పాలఉత్పత్తులను రైతులతోతయారుచేయించి వాటిపై అవగాహనను కల్పించారు. వేసవిలో పశుగ్రాస కొరతను ఎలా అధిగమించాలి, పశువులలోవచ్చే వివిధ రకాలవ్యాధులువాటి చికిత్స లక్షణాలు నివారణ ముఖ్యంగా పొదుగు వాపు వ్యాధిని నివారించకపోతే చికిత్సకు పెట్టే ఖర్చు ఎక్కువై పాడి పరిశ్రమ ఆర్థిక భారంగా అయ్యే అవకాశం ఉందని రైతులకు తెలియజేసి వాటిపై సమగ్ర వివరాలను అందించారు. ఏడాదికి ఒక దూడ పొందేలాగా పునరుత్పత్తిఅంశాలలోమెలకువలనుకళాశాలలోనిఅధ్యాపక బృందం అందించడం జరిగినదని కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ రాజ కిషోర్ తెలిపారు.

## అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన సూర్యావతి అనే మహిళ మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, ఈశ్వర్‌వర్ధన్ రెడ్డి, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో ఖండ సద్భావన సదస్సు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** సింహాద్రిపురం లోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం ఖండ సద్భావన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రధాన వక్తగా కత్తిరామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా విశ్రాంత ప్రిన్సిపల్ అజ్జగుట్టు వెంకట నాథారెడ్డి లు హాజరై హిందూ తత్వాన్ని గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి సత్యప్రకాశ్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, అమర్ నాథరెడ్డి, మల్లికార్జునరెడ్డి ,ప్రకాశ్ రెడ్డి టీచర్ రేగడి పల్లిప్రభాకర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# మల్చింగ్ షీట్ అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

– వ్యవసాయ,ఉద్యానవన అధికారులు హెచ్చరిక



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం టమాటో పంట సాగుకు మల్చింగ్ షీట్ అవసరమైన ముఖ్యమైన వస్తువు కనుక కొన్ని షాపుల యజమానులు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు మల్చింగ్ షీట్ విక్రయించే షాపులపై వ్యవసాయ ఉద్యాన మరియు సేల్స్ టాక్స్ అధికారులు మంగళవారం ఉమ్మడిగా తనిఖీలు చేశారు. ప్రస్తుతం అన్నిషాపుల లో పాత స్టాకు మాత్రమే ఉన్నది,కావున పాత స్టాక్ అయిపోయే వరకు పాత రేట్లకే మల్చింగ్ పేపర్ అమ్మకాలు జరగాలని సూచించారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధ పరిస్థితుల కారణంగా మల్చింగ్ షీట్ తయారీకి వాడే ముడి సరుకుల విలువ పెరగడం వలన కొత్తగా తయారయ్యే మల్చింగ్ షీట్ ధరలలో రోల్‌కి 250 నుంచి 350 రూపా యలు వ్యత్యాసం ఉండవచ్చని షాపు యాజమాన్లు తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్క రైతు మల్చింగ్ షీట్ కొనే షాపులలో జిఎస్టి బిల్లు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఇంకనూ ఏ షాపు యజమానులైనా అధిక ధరలకు విక్రయించినా లేదా జియస్టి బిల్లులు ఇవ్వకున్నా రైతులు నేరుగా మీ మండల వ్యవసాయ,ఉద్యాన లేదా సేల్స్ టాక్స్ అధికారులను తెలియజేయాలనికోరారు. ఈకార్యక్రమంలో మదనపల్లి ఉద్యాన అధికారి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ రెడ్డి,అసిస్టెంట్ సేల్స్‌టాక్స్ ఆఫీసర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలసపాడు మండల సర్వసభ్య సమావేశం



**కలసపాడు. మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలో కలసపాడు ప్రజా పరిషత్ కార్యాలయం నందు నేడు బుధవారం ఉదయం 10.30 గంటలకుమండలసర్వసభ్య సమావేశం ఏర్పా టు చేయడమైనదనీ మండల అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ సమా వేశం మండల ప్రజా పరిషత్ సభ భావనం నందు కలసపాడు మండలాధ్యక్షులు బోధన బోయిన నిర్మలాదేవి అధ్యక్షతన జరుగును, మండల సర్వస సమావేశం నకు మండలములోని మండల అధికారులు మరియు 13 గ్రామ పంచాయతీల కార్యదర్శులు ప్రజా ప్రతి నిధులు 13 గ్రామ పంచాయతీ ఎంపీ టీసీలు సర్పంచులు కోఆప్షన్ మేంబర్, అన్ని శాఖలకు సంబందించిన అధి కారులు తమశాఖకు సంబందించిన వివరాలు రికార్డులతో తప్పక హాజరుకావలసినదిగా మండల ప్రజా. పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ కోరడమైనది.

## మైదుకూరు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా కడప ఆర్డీఓను నియామకం

ఎన్నికలు జరిగే వరకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం




**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఏపీ లో మున్సిపల్ కార్పొరేషన్ లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల లకు ప్రత్యేక అధికారుల నియామకం. మైదుకూరు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా కడప ఆర్డీఓ ను నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఎన్నికైన పాలకవర్గాల పదవీ కాలం ముగియడంతో, పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను (స్పెషల్ ఆఫీసర్స్) నియమించింది. 86 నగర పంచాయతీలు, 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలకు స్పెషల్ ఆఫీసర్లు నియామకం. ఈ అధికారుల కాలపరిమితిని సుమారు 6 నెలల పాటు లేదా ఎన్నికైన పాలకవర్గం వచ్చే వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇస్తుంది. ఏపీ మున్సిపాలిటీల చట్టం, 1965 (62-ఎ సెక్షన్) ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించే అధికారంకలిగిఉంటుంది. సబ్‌కలెక్టర్లు, ఆర్‌డీవోలు, ఎంపీడీఓలు,మున్సిపల్‌కమిషనర్లనుఆయా స్థానాల్లో నియమిస్తారు. ఈ ప్రత్యేక అధికారులు మున్సిపాలిటీల రోజువారీ పాలన, ప్రజలకు సేవలను నిర్విరామంగాఅందించేబాధ్యతలను చూసుకుంటారు.

## అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించిన మేఐహెల్ప్‌యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్ :** సూర్యవతి అనే మహిళ మరణించగా అంతిమసంస్కరణలుచేయడానికిబందువులుఎవరు ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు.గొప్పమనసుతో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్‌రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, అశోక్ కుమార్‌పాల్గొని అంత్యక్రియలను పూర్తి చేశారు. మేఐ హెల్ప్ యు ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ, అవసరంలో ఉన్నవారికి అండగానిలుస్తుందని ఫౌండేషన్‌సభ్యులుపేర్కొన్నారు.మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకుసహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈనెంబర్లనుసంప్రదించవలసిందిగాకోరారు. 8297253484, 9182244150.

# గొప్ప సందేశాత్మక కథాచిత్రం విధాత

శ్రీ గుడ్విల్ కంప్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ కుమార్ ప్రశంసలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏబిసి ప్రొడక్షన్స్ నిర్మాణంలో,మణికంఠ రాజేంద్ర బాబు దర్శ కత్వంలో డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కథానాయకుడిగా స్వయంగా నిర్మించిన విధాత సినిమా గొప్ప సందేశాత్మక కథాచిత్రమని శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ కుమార్ ప్రశంసించారు. మంగళవారం తమ సంస్థ సిబ్బంది,విద్యార్థులతో కలిసి ఆయన సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లికి చెందినవారిచే మదనపల్లి పరిసరాలలో చిత్ర నిర్మాణం రూపొందడం అభినందనీయమన్నారు. చారిత్రాత్మక బిటి కళాశాల,వెలుగు పాఠశాల, బసినికొండ,కోళ్లబైలు,తాల్ రెడ్డి బంగ్లా ఇతర ప్రదేశాలను తెరపై చక్కగా చూపించారని ప్రశంసించారు. దర్శకుడు ప్రతి పాత్రను చక్కగా తీర్చిదిద్దారని, నటులు తమ పాత్రలకు చక్కగా న్యాయం చేశారన్నారు. దర్శకుడిగా మణికంఠ రాజేంద్ర,కథానాయకుడిగా అప్పినపల్లి భాస్కరాచారి,ప్రతి నాయకుడిగా శివారెడ్డి నటన,అప్పలబట్ల సురేష్ రచన అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గొప్పసందేశమిచ్చారన్నారు. ఈసినిమాతోమదనపల్లి పేరు ప్రఖ్యాతులు జాతీయస్థాయిలో నిలవడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సినిమాని కుటుంబసమేతంగాతిలకించి ఆస్వాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గుడ్విల్ కంప్యూటర్స్ విద్యార్థులు,విధాత చిత్ర బృందం పాల్గొన్నారు.

# డిజిటల్ ట్విన్ టెక్నాలజీతో రోబోటిక్ శస్త్రచికిత్సలలో గణనీయమైన పురోగతి

– మిట్స్ యూనివర్శిటీలో ఒకరోజు సాంకేతిక ఉపన్యాసం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టుబి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం వారు ఏఐసిటిఈ (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి),న్యూఢిల్లీ వారి సహకారంతో డిజిటల్ ట్విన్ టెక్నాలజీతో దూరం నుండీ రోబోటిక్ శస్త్రచికిత్సలలో జరిగిన తాజా అభివృద్ధులు అనే అంశంపై ఒక రోజు సాంకేతిక ఉపన్యాసకార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ టి. వెంకట ప్రభాకర్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) బెంగళూరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ ట్విన్ టెక్నాలజీ ఆధారంగా దూరం నుండీ నిర్వహించే రోబోటిక్ శస్త్రచికిత్సల రంగంలో ఇటీవలి కాలంలో గణనీయమైన పురోగతి కనిపిస్తోందన్నారు.డిజిటల్ ట్విన్ అనేది రోగి శరీర భాగాల యొక్క వాస్తవ స్థితిని ప్రతిబింబించే వర్చువల్ నమూనా అని,ఈ నమూనా సహాయంతో వైద్యులు శస్త్రచికిత్సకు ముందు కంప్యూటర్‌లోనే ప్రక్రియను అనుకరించి,అత్యంత ఖచ్చితంగా ప్రణాళిక రూపొందించగలరన్నారు.ఈ విధానం ద్వారా శస్త్రచికిత్స సమయంలో ప్రమాదాలను తగ్గించడం,ఖచ్చితత్వాన్ని పెంచడం సాధ్యమవుతుందని తెలిపారు.బెంగళూరు మరియు చెన్నై మధ్య సుమారు 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న వ్యవస్థను నెట్‌వర్క్ మరియు హ్యాప్టిక్ పరికరాల ద్వారా అనుసంధానించి,వైద్యులు దూరం నుంచే శస్త్రచికిత్సలు చేయగల విధానాన్ని వివరించారు. డిజిటల్ ట్విన్ వ్యవస్థలు శస్త్రచికిత్స సమయంలో రోగి శరీర పరిస్థితులను నిరంతరం విశ్లేషిస్తూ వైద్యులకురియల్–టైమ్‌సమాచారాన్ని అందిస్తాయి. దీనివల్ల శస్త్రచికిత్స మరింత సురక్షితంగా వేగంగా, ఖచ్చితంగా చేయడం సాధ్యమవుతోంది.అలాగే ఈ టెక్నాలజీ వైద్య విద్య,శిక్షణ మరియు శస్త్రచికిత్స ప్రణాళికలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తోందన్నారు.డిజిటల్ ట్విన్‌టెక్నాలజీ రోబోటిక్ వ్యవస్థల కలయికతో భవిష్యత్తులో వైద్య రంగం మరింత ఆధునికంగా మారే అవకాశం ఉందని,విద్యార్థులు అధ్యాపకులు భవిష్యత్తు వైద్య సాంకేతికతల అభివృద్ధికోసంపరి శోధనలకు ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ ఆర్.కల్పనా కో–ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.రామప్రియా,కో కో–ఆర్డినేటర్ జె.విశ్వనాథ్,డాక్టర్ చొక్కనాథన్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# నక్కల దిన్నె పిహెచ్సికి వచ్చిన పరికరాలు



**చాపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పవర్ గ్రిడ్ సౌత్ రెన్ ట్రాన్స్మిషన్ సిస్టమ్ లిమిటెడ్ నుండి కొన్ని పరికరాలు (సామానులు) జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు ద్వారా వచ్చినట్లు నక్కల దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ఓబులేసు మాట్లాడుతూ ఎగ్జామినేషన్ కౌచ్, ఎగ్జామినేషన్ టేబుల్, గ్రానైట్ స్టోన్ బోర్డు, క్రాస్ కార్ట్, లేబర్ బెడ్, ఆక్సిజన్ సిలెండర్, షాడ్ లెస్ లాంప్, రేడియంట్ వార్మర్, వీడియో లార్వాంగ్ స్కోప్, వినైల్ ఫ్లెక్సిబుల్ నేమ్ బోర్డు, తదితర పరికరాలు వచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరికరాలు వచ్చేదానికి ప్రయత్నం చేసి పరికరాలు పంపిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్‌నాగరాజుకి నక్కలదిన్నె ప్రాథమికఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఓబులేసు, చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘువయ్య, సూపర్ వైజర్స్ యంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌యంలు,ఆశాకార్యకర్తలు,కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏపీలో బీసీ రక్షణ చట్టం తీసుకురాకపోవడం బాధకారం

– ఏప్రిల్ మాసంలో సావిత్రిభాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం – బిసిహెచ్ పిఎస్ అధ్యక్షులు బోడెం రాజశేఖర్ వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో బీసీలకు అనేక హామీలను గుప్పించి వాటిని అమలు చేయడంలో గడిచిన రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం కాలయాపన చేసింది తప్ప ఒరిగిందేమి లేదని బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బోడెం రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నీరుగుట్టువారిపల్లి టమోటా మార్కెట్ యార్డ్ ఎదుట జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రి భాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆమె ఆశయాల సాధన కోసం బిసి హక్కుల పోరాట సమితి కట్టుబడి ముందుకు సాగుతుందని తెలిపారు.ఇందులో భాగంగానే



ఏప్రిల్ రెండవ వారంలోపు జ్యోతిరావు పూలే విగ్రహం పక్కన సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు.కాగా కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో వైఫల్యం చెందిందన్నారు.ఇటీవల ముగిసిన శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో బీసీ రక్షణ చట్టం తీసుకువస్తారని ఎదురు చూసినా అది నిరాశగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా యాభై శాతం బీసీలకు రిజర్వేషన్లు, కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో బీసీలకు న్యాయం చేస్తామన్న వాగ్దానాలు మభ్య పెట్టడానికే పరిమితమయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా త్వరితగతిన కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన అన్నిహామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీలందరినీ ఐక్యం చేసి సొంతంగా ముందుకెళ్లే ప్రయత్నాలను చేపడతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిహెచ్పిఎస్ నాయకులు కరామత్ బాషా,నాగినేని గోవిందు, చిన్న రెడ్డప్ప, వెంకటేష్,లక్ష్మీ నారాయణ,రమణ, రామ్మోహన్, రాజశేఖర్, నరసింహులు, బాలకృష్ణ, మోహన్ యాదవ్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలు తగ్గించాలని 11న నిరసన



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్:** పెంచిన గ్యాస్ ధరలకు నిరసన కార్యక్రమాలుచేపట్టనున్నట్లు సిపిఎం కార్యదర్శి కొరపాటి సత్యనారాయణ సిఐటియు కార్యదర్శి బి విజయకుమార్ తెలిపారు. వారు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము మహిళలకు మహిళా దినోత్సవం రోజున గ్యాస్ ధరలు పెంచివారికి కానుకగా ఇవ్వడంఅన్యాయంఅన్నారు. గ్యాస్ ధరలు తగ్గాల్సింది పోయి పెరగడం విడ్డూరంగా ఉందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వ్యతిరేకంగామనప్రధానమంత్రినరేంద్రమోడీమాట్లాడకపోవడం బాధాకరమని ఈ గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం ఏరియా కార్యదర్శి శేఖర్ డివైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొన్నారు

# ప్రిన్సిపాల్ ఇందిరను వెంటనే సస్పెండ్ చేయాలి

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పెండ్లిమర్రి జూనియర్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫీసర్‌పై దాడి చేసిన ప్రిన్సిపాల్ ఇందిరపై వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి ఏఐఎస్‌బి , ప్రగతిశీల విద్యార్థి సంఘం పి ఎస్ యు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏఐఎస్‌బి పిఎస్‌యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్‌బి రాష్ట్ర అధ్యక్షులు సగిలి రాజేంద్ర ప్రసాద్, పిఎస్ యు జిల్లా కార్యదర్శి ధార గోపి మాట్లాడుతూ పెండ్లిమర్రి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న భూత లింగేశ్వర రావుపై అదే కళాశాల ప్రిన్సిపాల్ ఇందిర దాడి చేసి, కులం పేరుతో దూషించడం తీవ్రంగా ఖండించాల్సిన ఘటన అని తెలిపారు. పరీక్షల విధుల్లో ఉన్న అబ్జర్వర్ ఎస్.టి వర్గానికి చెందినవారు కావడంతో అగ్రవర్ణానికి చెందిన ప్రిన్సిపాల్ ఇందిర ఈ విధంగా ప్రవర్తించడం హేయమైన చర్య అని విమర్శించారు.ఈ ఘటన జరిగి పది రోజులు గడిచినా ఇప్పటివరకు ప్రిన్సిపాల్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. అధికారులు ప్రిన్సిపాల్ ఇందిరకు వత్తాసు పలుకుతూ ఆమెను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా ప్రిన్సిపాల్ ఇందిర కళాశాలలో



లెక్చరర్లు, విద్యార్థులపై దాడి చేసిన ఘటనలు ఉన్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రిన్సిపాల్ ఇందిరను వెంటనే సస్పెండ్ చేసి, ఆమెపై ఎస్సి, ఎస్టిలపై దాడుల నిరోధక చట్టం (అట్రాసిటీ) కింద కేసు నమోదు చేయాలని వారుడిమాండ్‌చేశారు.లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనకార్యక్రమాలుచేపడతామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలోవిద్యార్థిసంఘాల నాయకులు అఖిల్, నరసింహ, సుమంత్, అంజి, పండు, చైతు, నాని, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణ... మనందరి భాధ్యత

సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల అర్బన్ పరిధిలోని వెంకటాపురంలో ఇంటింటా లార్వా సర్వే, ఫీవర్ సర్వే నిర్వహించి, ఇంటి పరిసరాలలో దోమల పెరుగుదలకు కారణమయ్యే నీటి నిల్వలను తొలగించడం ఎంత ముఖ్యమో ప్రజలకువివరించారు.సబ్‌యూనిట్‌అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వారానికి ఒక రోజు డ్రైడే పాటించడం ద్వారా దోమల వృద్ధి తగ్గుతుందని, తద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి దోమల ద్వారా వచ్చేవ్యాధులను నియంత్రించవచ్చని, ఇంటి లోపల మరియు బయట ఉపయోగించని కంటైనర్లలో, కూలర్‌లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాత్రి సమయంలో దోమతెరాలు వాడాలి అని సిద్దయ్య తెలిపారు.ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి,నాగమణి ఆశా కార్యకర్త రాజమ్మ పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించాలి

– మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధిక సూచనలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : క్షేత్రస్థాయిలో టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి సకాలంలో చికిత్సలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా లెప్రసీ,ఎయిడ్స్ అండ్ టీబి అధికారి డాక్టర్ రాధిక పేర్కొన్నారు.మంగళవారం మదనపల్లె పట్టణంలోని నిమ్మనపల్లె రోడ్డు పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆశా వర్కర్ల సమావేశంలో పాల్గొని వారి ఫీల్డ్ స్థాయి ఆరోగ్య సేవలను సమీక్షించారు. నేషనల్ టీబి ఎలిమినేషన్ ప్రోగ్రాం (ఎన్టిఈపి) కింద చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. గ్రామాలు,పట్టణ ప్రాంతాల్లో టీబి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి,స్పుటం నమూనాలను పరీక్షలకు పంపి,టీబి నోటిఫికేషన్ ను పెంచడం వంటి అంశాలపై ఆశా కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు.రెండు వారాలకు పైగా దగ్గు,జ్వరం, బరువు తగ్గడం,రాత్రి చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి సమీప ఆరోగ్య కేంద్రాలకు రెఫర్ చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం అందిస్తున్న టీబి ఉచిత పరీక్షలు, ఉచితచికిత్స సేవలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు.టీబి రోగులు చికిత్సను మధ్యలో ఆపకుండా పూర్తిగా తీసు కునేలా ఆశా



కార్యకర్తలు పర్యవేక్షించి,కుటుంబ సభ్యులు, సమాజంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.టీబి నిర్మూలన లక్ష్యాన్ని సాధించడంలో ఆశా కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ సిబ్బంది సుధాకర్ రాజు, మద నపల్లి టీబి యూనిట్ సిబ్బంది ప్రభాకర్, శాంతి, సుశీల,తరుణ్,సిబ్బంది చంద్రశేఖర్,రెడ్డెప్ప,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద రెడ్లకు తోడుగా ఉంటాం

## - వాణిజ్య విభాగం వైఎస్ఆర్ జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు

## - వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి చేరెడ్డి సుధాకర్ రెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** అఖిల భారత రెడ్డి సంఘమును జిల్లాలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని వాణిజ్య విభాగం వైఎస్ఆర్ కడప జిల్లా కార్యదర్శి చేరెడ్డి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూఅఖిల భారత రెడ్డి సంఘము నందు తనను వైయస్సార్ కడప జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతల రెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సానా విజయభాస్కర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని తెలిపారు.నాయకత్వం అంటే కేవలం ముందు నడవడం కాదు, అందరినీ కలుపుకొని వెళ్లడం. రెడ్డి సంప్రదాయాల సాక్షిగా, యువత గళమైఅఖిల భారత రెడ్డి సంఘం జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరిస్తూ, నవ సమాజ నిర్మాణంలో భాగస్వామినవుతానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను అని అన్నారు. రంగంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. జిల్లాలో రెడ్డి సంఘంలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని సుధాకర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో వాణిజ్య విభాగంను బలోపేతం చేస్తానని సుధాకర్ రెడ్డి తెలిపారు

# మద్రాస ఏ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్‌లో ఇఫ్తార్ విందు



కడప టౌన్ , మేజర్ న్యూస్: కడప నగరంలోని సబ్ జైల్ దగ్గర ఉన్న మద్రాస ఏ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ లో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ ఎఫ్ ఎం ముక్తార్ అహ్మద్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం ఎంతో పుణ్యకార్యం అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసం మొత్తం ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఉపవాస దీక్ష పరులు ఇఫ్తార్ విందులో పాల్గొవాలని తెలిపారు. రానున్న రంజాన్ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా, భక్తి శ్రద్ధలతో చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.ధ

# వాసవి, వనిత క్లబ్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

## - వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వి.వి కృష్ణారావు వెల్లడి




మదనపల్లె,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు సిద్ధ సూర్యప్రకాశరావు, మదనపల్లె వాసవి క్లబ్ కు గుడ్ విల్ విజిట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నిస్సాహాయులకు ఆసరా కింద మదనపల్లె పట్టణం సిటిఎం రోడ్డులోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో భోజనం తయారు చేయడానికి శాశ్వతంగా పనికివచ్చే వస్తు సామాగ్రి విరాళంగా ఇవ్వడం జరిగింది.అదేవిధంగా చైతన్య వృద్ధాశ్రమానికి హైడ్రాలిక్ మంచం వితరణ చేయడం జరిగింది.అలాగే పర్మినెంట్ ప్రాజెక్టు క్రింద ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు నాలుగు సిమెంట్ బెంచ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని,అలాగే వనిత క్లబ్ ఆధ్వర్యంలో బాలసదన్ కు వెయ్యి లీటర్ల నీళ్ల ట్యాంకు వితరణ చేశారని వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వి.వి కృష్ణారావు వెల్లడించారు.ఈ సేవా కార్యక్రమాలకు దాతలుగా దేవకి మణిదీప్,ఓలేటి వినయ్ కుమార్,సూరే విజయ్ కుమార్,మదల్లపల్లె నాగరాజు,కోటా చంద్రశేఖర్ గుప్తా,అక్కిశెట్టి శ్రీనాథ్,అక్కిశెట్టి జ్యోతి సహాయ,సహకారాలు అందించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు సిద్ధ సూర్యప్రకాశరావు,వనిత క్లబ్ ప్రెసిడెంట్ సరళ,సెక్రటరీ అనిత,కోశాధికారి యం.వైశాలి మరియు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వివి కృష్ణారావు,సెక్రటరీ ఈ వినయ్ కుమార్,ట్రెజరర్ చంద్రశేఖర్ గుప్తా మరియు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## డాక్టర్ ఉషారాణి,డాక్టర్ అరవిందల ఔదార్యం

# ఐదుమంది పిల్లలకు ఉపకార వేతనం

## - ధాత్రి ఆనంద నిలయంలో చెక్కుల పంపిణీ




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మడకశిర మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి,వారి మనవడు రక్షన్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించు కొని డాక్టర్ ఉషా రాణి,డాక్టర్ అరవింద (మణిపాల్ హాస్పిటల్ బెంగళూరు) వారు మంగళవారం ఐదుమంది తల్లిదండ్రులు లేని పిల్లలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున స్కాలర్షిప్స్ అందజేశారు.కరోనాలో తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులు, ఏ ఇతర కారణాల వలన అమ్మానాన్నలు లేని చిన్నారులలో ఐదుమందిని దత్తత తీసుకొని వారి పూర్తి బాధ్యతను డాక్టర్ ఉషారాణి,డాక్టర్ అరవిందలు తీసుకున్నారు.గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు వారి కుటుంబ సభ్యులు చేస్తున్నప్పటికీ ఇవాళ ఉషారవిందని నామకరణంతో తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు ఆర్థికంగా భరోసాన్ని అందించేందుకు స్కాలర్షిప్ ప్రోగ్రాంని లాంచ్ చేయడం చాలా సంతోషంగా ఉందని వారి కుటుంబ సభ్యులు సుజాత,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి కొనియాడారు.డాక్టర్ ఉషారాణి సేవలు ఎనలేనివని,అందులో ఇది ఒక భాగమని ఇంత మంచి కార్యక్రమాన్ని ధాత్రి ఆధ్వర్యంలో నిర్వహించడం పిల్లల ఎదుగుదల లో పూర్తి బాధ్యతలు ధాత్రి ఫౌండేషన్ చూసుకుంటుందని అందుకు ఆర్థికంగా డాక్టర్ ఉషా రాణి అండగా నిలుస్తారని ఈ సందర్భంగా సుజాత తెలియజేశారు.ఎవరైనా తల్లిదండ్రులు లేని పిల్లలు ఇబ్బంది పడుతుంటే గార్డియాన్ కూడా లేకపోతే వెలుగు సంస్థలో ఆశ్రయం పొందవచ్చని అలాంటి వారికి వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి తెలియజేశారు.ఒక చక్కటి బాధ్యతను నాకు అప్పగించినందుకు పూర్తి బాధ్యతలతో ఆ పిల్లలకు తోడుగా ఉంటూ అన్ని విధాల పిల్లలకి సహకారిగా ఉంటానని, ఎప్పటికప్పుడు వారి చదువును మార్కులను పరిశీలిస్తూ వారికి తగిన ప్రణాళిక అందిస్తానని,ఇంత మంచి బాధ్యతను ధాత్రికి అప్పగించినందుకు ధాత్రి ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ స్వాతి చక్రపాణి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కోల్పోయిన 5 మంది చిన్నారులు వారిని చూసుకునేటువంటి గార్డియన్స్, వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, సుజాత,ధాత్రి ఫౌండేషన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వినీత,చక్రపాణి, ఆనంద నిలయంలోని వృద్ధులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో సాగునీటి ముందుకు సాగని ప్రాజెక్టులు

## - సిపిఎం అన్నమయ్య జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు విమర్శలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రాయలసీమలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో వాస్తవాలకు దూరంగా ఉన్నాయని సిపిఎం అన్నమయ్య జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ,ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల విషయంలో అనుసరిస్తున్న తీరుపై మండిపడ్డారు.ముఖ్యమంత్రి ప్రతి ఎకరాకు నీరిస్తామని చెబుతున్నప్పటికీ,అన్నమయ్య జిల్లాలోని హంద్రీ-నీవా కాలువ పనులు,వెలిగల్లు ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తిచేయడానికి అవసరమైన నిధులు ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు.ఎన్నికల సమయంలోనూ,అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చెప్పడం కేవలం రాజకీయ ప్రచారానికే పరిమితమైందని,ఆచరణలో శూన్యమని శ్రీనివాసులు విమర్శించారు.కాలువల మరమ్మతులు లేక,నిధులు అందక సాగునీరు అందక రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల వలే ప్రస్తుత ప్రభుత్వం కూడా కాలయాపన చేస్తోందని ఆరోపించారు.జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని,పెండింగ్ పనులకు ప్రత్యేక నిధులు కేటాయించి,పనుల పురోగతిని పర్యవేక్షించాలని, కాలువల మరమ్మతులు చేపట్టి,చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీమ రైతాంగంపై ప్రభుత్వానికి నిజమైన ప్రేమ ఉంటే,మాటలతో సరిపెట్టకుండా వెంటనే పనులు పూర్తిచేసి నీరు విడుదల చేయాలని,లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# వెలుగులో మాజీ ఎమ్మెల్యే వై.టి ప్రభాకర్ రెడ్డి,రిక్కీ పుట్టినరోజు వేడుకలు

## - దివ్యాంగులైన చిన్నారులు,వృద్ధులకు అన్నదానం

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల మరియు వృద్ధాశ్రమం నందు వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మిల ఆధ్వర్యంలో మడకశిర మాజీ ఎమ్మెల్యే వై.టి ప్రభాకర్ రెడ్డి మరియు యం.ఎస్ సర్జన్ డాక్టర్ సతీష్ కుమార్ రెడ్డి మరియు మణిపాల్ హాస్పిటల్ నందు గైనకాలజిస్టుగా విధులు నిర్వహిస్తున్నటువంటి డాక్టర్ అరవిందా రెడ్డి కుమారుడు రిక్కీ పుట్టినరోజుని పురస్కరించుకొని దివ్యాంగుల,వృద్ధుల మధ్య కేక్ కట్ చేయగా సిబ్బంది వై.టి.ప్రభాకర్ రెడ్డి మరియు రిక్కీలకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లడుతూ మడకశిర మాజీ ఎమ్మెల్యే వై.టి ప్రభాకర్ రెడ్డి,డాక్టర్ వై.పి.ఉషా రాణి,డాక్టర్ సతీష్ కుమార్ రెడ్డి మరియు డాక్టర్ అరవిందా రెడ్డి ప్రతి సంవత్సరం తన కుటుంబ సభ్యుల పుట్టిన రోజు వేడుకలను మరియు ప్రతి శుభకార్యాలను వెలుగు సంస్థ నందు జరుపుకోవడం మాకెంతో సంతషంగా ఉందనీ,అదేవిదంగా వెలుగు సంస్థకు అనేక విధాలుగా సహాయ,సహకారాలను అందజేస్తున్న వీరికి,వీరి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.వీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,మరిన్ని సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఈసీ మెంబర్ యం.సుజాత,ప్రిన్సిపాల్ పి.లీనాకుమారి,వార్డెన్ యం.స్వీటీ,సిబ్బంది, దివ్యాంగులు,వృద్ధులు పాల్గొన్నారు.





## మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత

### - పేద రోగుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం

### - ఆసుపత్రి సూపరింటెండెంటుకి బీవైఎస్ వినతి

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్రమందులు కొరత ఉందని బీవైఎస్ వ్యవస్థాపకులు పునీత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బీవైస్ నాయకులతో కలిసి వినూత్న నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,ఆరోగ్య శాఖ మంత్రి మరియు జిల్లా కలెక్టర్‌లకు విజ్ఞప్తి : ఒకవేళ ఆసుపత్రిలో మందులు సరఫరా చేయలేకపోతే,వెంటనే ఆసుపత్రి ప్రాంగణంలో ఈ ఆసుపత్రిలో మందులు అందుబాటులో లేవని తెలుగులో బోర్డు ఏర్పాటు చేయండి.తద్వారా పేద ప్రజలు ఆశతో వచ్చి మోసపోకుండా ఉంటారని తెలిపారు.వేలాది మంది పేద ప్రజలు ఆధారపడే ఈ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ,కనీసం దగ్గు మందు వంటి సాధారణ మందులు కూడా లేకపోవడంతో పేద రోగులు ప్రైవేట్ మెడికల్ షాపులకు వెళ్లాల్సి వస్తోంది,సైకియాట్రిక్ వార్డులో అత్యవసర మందులు లేవని,ఖరీదైన ఈ మందులను బయట కొనలేక మానసిక రోగుల పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు.సమస్య తెలిసినా పట్టించుకోని అధికారుల తీరు వల్ల ఉచిత వైద్యం అనేది కేవలం మాటలకే పరిమితమైందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని మందుల నిల్వలపై విచారణ జరిపించాలని,యుద్ధ ప్రాతిపదికన మందులను సరఫరా చేసి పేదలకు భరోసా కల్పించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బివైఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు గుర్తింపు శిబిరాలు

పుల్లంపేట మేజర్ న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గంలోని విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల కోసం ఈ నెల 14వ తేదీ శనివారం గుర్తింపు శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జయశ్రీ తెలిపారు. భారత ప్రభుత్వ సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ సౌజన్యంతో, అలింకో (కృత్రిమ అవయవాల తయారీ సంస్థ) ద్వారా ఈ కృత్రిమ సహాయ పరికరాల కార్యక్రమం నిర్వహించబడనుంది.పుల్లంపేట, ఓబుళవారిపల్లి, రైల్వే కోడూరు మండలాలకు చెందిన వారికి రైల్వే కోడూరులోని ఎంట్రీ మేయర్ మెమోరియల్ హై స్కూల్ (హెచ్ ఎం ఎం హై స్కూల్)లో, ఎంపీడీవో కార్యాలయం సమీపంలో శిబిరం ఏర్పాటు చేయబడింది. అలాగే పెనగలూరు, చిట్వేల్ మండలాలకు చెందిన వారికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్‌లో క్యాంపు నిర్వహించనున్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని విభిన్న ప్రతిభావంతులు తమకు కేటాయించిన కేంద్రాలకు వెళ్లి అవసరమైన కృత్రిమ సహాయ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో జయశ్రీ సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా హరిబాబు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మదనపల్లి నియోజకవర్గానికి చెందిన ఉపాసపురం హరిబాబును నియమించినట్లు సంఘం రాష్ట్ర నాయకులు తెలిపారు.రాష్ట్ర కమిటీ సూచనల మేరకు జిల్లాల వారీగా ఓబీసీ కమిటీలను ఏర్పాటు చేస్తూ నియోజకవర్గ మరియు మండల స్థాయి కమిటీలను బలోపేతం చేసే దిశగా ఈ నియామకాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.పార్టీలకు అతీతంగా ఓబీసీ సంక్షేమం కోసం సంఘం పనిచేస్తుందని స్పష్టం చేశారు.రాష్ట్ర ఉన్నత నాయకుడు చట్టపర్తి పోష బాబు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కమిటీలను విస్తరించే కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు.ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గానికి చెందిన ఉపాసపురం హరిబాబును రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఓబీసీ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.సంఘాన్ని బలోపేతం చేస్తూ జిల్లాలో కమిటీల ఏర్పాటుకు కృషి చేస్తానని వెల్లడించారు.

# కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడేది ఎవరు.!

### - కూటమి ప్రభుత్వంలో యదేచ్ఛగా భూ కబ్జాలు ..

### - భూకబ్జాల పై నోరు మెదపని కూటమి నాయకులు....

### - చూసి చూడనట్లు వ్యవహరిస్తు న్న రెవిన్యూ అధికారులు ..

### - వాగులను వంకలను వదలని వైనం ..



గోపవరం మేజర్ న్యూస్ : బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలం పరిధిలో గోపవరం రెవిన్యూ పొలం 168/1 సర్వే నెంబర్ లో 49 సెంట్లు 130 1633/1,1633/2, 1634/1 లో 2 ఎకరాలు కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని ఏదేచ్ఛగా భూకబ్జాలకు అధికార పార్టీ నేతల అండదండలతోనే పాల్పడుతు వాగులను వంకలను కూడా సైతం కబ్జా చేస్తున్న మండల రెవెన్యూ అధికారులు చూసి చూడ నట్లు వ్యవహరిస్తున్నారని భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటి మెంబర్ ఎస్, చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నెల్లూరు, ముంబై చీ౦ 67 జాతీయ రహదారి పక్కనే వున్న కోట్లు విలువయ్యే ప్రభుత్వ భూమిని కాపాడాలని బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ కిఆధారాల తో కూడిన వినతి పత్రం సమర్పిం చారు .168/1 49 సెంట్లు ప్రభుత్వ భూమిని కుడా పక్కనే వున్న పట్టా భూమివున్న వ్యక్తులు కలుపుకుని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారాని ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైన విషయం పత్రికల ద్వారా వెలుగులోకి రావడంతో అప్పటి రెవిన్యూ అధికారులు ప్రభుత్వ స్థలం చుట్టూ వున్న ప్రహరీ గోడను కూల్చేసారన్నారు తిరిగి అదే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఏర్పాటు చేసుకునేందుకు ఇటీవల బదిలీ పై వెళ్లిన తహసీల్దార్ త్రిభువన్ రెడ్డి పెద్ద మొత్తమ్ లో డీల్ కుదుర్చుకుని పనులు మొదలు పెట్టడం సిగ్గుచేటు అన్నారు తక్షణమే 49 సెంట్లును స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డు ను ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేసారు అదే విదంగా సర్వే నెంబర్ 130, 1633/1,1633/2,1634/1 2 ఎకరాల ప్రభుత్వ భూమి పక్కనే వున్న వెంచర్ తో పాటు 2 సత్య టౌన్ షిప్ లేవుట్లలో కలుపుకుని కోటి రూపాయల వరకు చేతులు మారాయి అని ఒక అధికార పార్టీ పెద్దనాయకుడికి 50 లక్షలు 4 గురి మండల నాయకులకు 20 లక్షలు ఒక అధికారికి 30 లక్షలు ముట్టి నట్లు పెద్ద ఎత్తున ప్రచారాలు జరుగుతున్న దీనిపై స్పందించక పోవడం సిగ్గు చేటు అన్నారు అదే విదంగా సర్వే నెంబర్ 1665,పట్టా భూమికి సంబంధించి చుట్టూ కాంపౌండ్ గోడ నిర్మించు కుంటున్నారు సమీపంలో వున్న అటవీప్రాంతం నుండి వచ్చే వర్ష కాలవను రాకుండా వాగులు, వంకలను కుడా ఏదేచ్ఛగా భూ కబ్జాలు జరుగుతున్న వీఆర్వోలు భారీగా మామూలు 15 ఏమో గాని కనీసం వాటిని నివారించలేక పోవడం పట్ల భారీగా ముడుపులు ఉందా ఏమో అని ఆయన విమ ర్శించారు.తక్షణమే అక్రమణ కు గురైన భూములను గుర్తించిహద్దు లు ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డు ను ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేసారు.స్పందించిన, ఆర్డిఓ చంద్ర మోహన్ స్వయంగా168/1, 1633, 1634,1665 సర్వే నెంబర్ లను పరిశీలించి ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు బి అనిల్ కుమార్ ఏరియా కమిటి సభ్యులు రామరాజు, జయరామరాజు, పి, ర తుబాషా, పట్టణ కమిటి సభ్యులు నరసింహా, శంసున్, గురప్ప, ఈశ్వర్, పాల్గొన్నారు.

# స్మశాన వాటిక స్థలానికి హద్దులు చూపండి.!

### బిజెపి పట్టణ అధ్యక్షుడు ధర్మశెట్టి వెంకటసుబ్బయ్య..

### బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పవన్ కుమార్..




బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీలోని కుమ్మరి కొట్టాలలోని వసించు బిసి వాసులకు ఎవరైనా అకాల మరణం చెందితే వారి దహన సంస్కారాల కొరకు సర్వే నంబర్ 1211-2లో 1993 సం"లో స్మశాన వాటిక కోసం27సెంట్లు కేటాయించా రని కానీ ఇంతవరకు రెవెన్యూ అధికారులు స్థలానికి సంబంధించిన హద్దులుచూపలేదనిబిజెపిపట్టణఅధ్యక్షుడుధర్మ శెట్టివెంకట సుబ్బయ్య.బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పవన్ కుమార్ మంగళవారంమండల రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్ రాజు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక కుమ్మరి కొట్టాలు లో నివాసం ఉంటున్న బీసీ కాలనీవాసులు స్మశాన వాటిక కు గతంలో రెవెన్యూ అధికారులు మంజూరు చేసిన స్థలం చెందిన సర్వే చేసిహద్దులు చూపించిన ˊమస్యనుపరిష్కరించాలంటూ సోమవారం జాయింట్ కలెక్టర్లు కలిసి వినతి పత్రం అందజేశామమన్నారు. స్మశాన వాటిక స్థలానికి సంబంధించి సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాల ని ఎమ్మార్వో కార్యాలయా నికి రావడం జరిగిందని అన్నారు32వ వార్డులు బిసి వాసులకు కోసం సర్వే నంబర్ 1211-2లో 1993 సం"లో స్మశాన వాటిక కోసం 27 సెంట్లు కేటాయించారని కానీ ఇంతవరకు రెవెన్యూ అధికారులు స్థలం కేటాయింపు చేయలేదని ఎన్నిసార్లు అధికారులు దృష్టికి తీసుకొని వెళ్ళిన మా సమస్యను పట్టించుకోవడం లేదని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజు మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.




## ఘనంగా అమనగంటి శ్రీరాములు జయంతి వేడుకలు

### – కడప జిల్లా ఏపీ ఎన్జీజీవోస్ సంఘం అధ్యక్షులు శ్రీ.బి. శ్రీనివాసులు

### – అమనగంటి శ్రీ రాములు సేవలు చిరస్మరణీయం

పులివెందుల మేజర్ న్యూస్: ఏపీ ఎన్జీజీవో సంఘం అధ్యక్షులు శ్రీ. బి. శ్రీనివాసులు. సంఘం వ్యవస్థాపకుడు, మరియు అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (గూ×గూ+జుఖీ) వవ్యస్థపాకులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులుగా పనిచేసి ఉద్యోగుల హక్కులకోసం జీవితకాలం పోరాడి వారి అభివృద్ధి కై అహర్నిశలు పోరాటం చేసిన క్రామ్రేడ్. అమనగంటి శ్రీరాములు 105 వ జయంతిని పురస్కరించుకొని ఏపీ ఎన్జీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు . ఏ.విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ ఆదేశాల మేరకు మంగళవారం నాడు ఏపీ ఎన్జీజీవో హోమ్ నందు వైస్సార్ కడప జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యం లో జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, కార్యదర్శి నిత్యపూజయ్య హోమ్ నందు మంగళవారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు, అమనగంటి శ్రీరాములు జయంతి సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు, శంకర్ రెడ్డి, మరియు మునేయ్య ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి టీ. శ్రీనివాసులు, సహా అధ్యక్షలు టీ తిమ్మా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సి.సిద్దయ్య, బాల పుల్లయ్య, లక్ష్మీదేవి, సంయుక్త కార్యదర్శి సుహాసిని కుమారి, యన్ రాజశేఖర్, పద్మనాభరావు, శ్రీనివాసులు సిటీ అధ్యక్షులు కే. చిన్నయ్య, కార్యదర్శి సాంబశివరావు, విమెన్ వింగ్ ఛైర్మెన్ బి. కృష్ణ కుమారి, కన్వీనర్ ఎన్. ఎం. కుమారి, జానకి, అరుణ, మరియు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘము జిల్లా అధ్యక్షులు కాటమయ్య, , ఉద్యోగ నాయకులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో ముస్లింలకు ఇఫ్తార్ బ్యాగుల పంపిణీ

### – స్టార్ క్రికెట్ టీం ఆధ్వర్యంలో 26వ వార్షికోత్సవ సేవా కార్యక్రమం

ఒంటిమిట్ట, మేజర్ న్యూస్; రంజాన్ మాసం పుణ్య సందర్భంగా ఒంటిమిట్ట మండలం ఒంటిమిట్ట గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందించే సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్టార్ క్రికెట్ టీం తరఫున డాక్టర్ షేక్ జిలాని భాష ఆధ్వర్యంలో మంగళవారం 26వ అనివర్సరీ డే సందర్భంగా గ్రామంలోని ముస్లిం కుటుంబాలకు ఇఫ్తార్ బ్యాగులు మరియు బకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిర్యానీ, ఫ్రూట్స్, స్వీట్లు, పండ్లు మరియు ఇతర రుచికరమైన ఆహార పదార్థాలతో కూడిన ఇఫ్తార్ బకెట్లను ప్రతి ఇంటికీ వెళ్లి అందజేశారు. రంజాన్ మాసంలో ఉపవాసం ముగించే సమయంలో ముస్లిం సోదరులు ఆనందంగా ఇఫ్తార్ చేసుకునేలా ఈ ఏర్పాట్లు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ షేక్ జిలాని భాష మాట్లాడుతూ, స్టార్ క్రికెట్ టీం తరఫున రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందించే కార్యక్రమాన్ని 2001 సంవత్సరంలో ప్రారంభించామని తెలిపారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నిరంతరంగా కొనసాగిస్తూ ఈ ఏడాది 26వ వార్షికోత్సవంగా నిర్వహించడం చాలా ఆనందంగా మరియు గర్వకారణంగా భావిస్తున్నామని అన్నారు. స్టార్ క్రికెట్ టీంకు చెందిన స్నేహితులు కొందరు విదేశాలలో ఉన్నప్పటికీ, వారు కూడా తమ వంతు సహకారం అందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. వారి సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని చెప్పారు.

అంతేకాకుండా, సమాజంలో ప్రతి ఒక్కరూ దైవభక్తితో జీవిస్తూ పేదలను, అనాథలను ఆదుకోవాలని, అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరిపై దేవుని దయ (అల్లా కృప) ఉండాలని కోరుతూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం గ్రామంలో సామాజిక ఐక్యతను, పరస్పర సహకారాన్ని ప్రతిబింబించిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. స్టార్ క్రికెట్ టీం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు ప్రశంసిస్తూ అభినందించారు.




# రోటరీ క్లబ్ జమ్మలమడుగు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

### – మహిళ ఒక వ్యక్తిగా కాకుండా అన్ని రంగాల్లో ఒక శక్తిగా రాణించాలి

### – వివిధ రంగాల్లో పనిచేస్తున్న 50 మంది మహిళా అధికారులకు ఘన సన్మానం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్ డి ఓ కార్యాలయంలోని సభాభవనంలో రోటరీ క్లబ్ జమ్మలమడుగు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని మహిళా అధికారిణుల సమక్షంలో ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలను రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మరియు కార్యదర్శి ఏ సంజీవ రాయుడు ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవము గురించి, ప్రాముఖ్యత గురించి,మహిళ గొప్పతనం గురించి పలువురు వక్తలు కొనియాడారు,ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఐపిడిజి సాధు గోపాల క్రిష్ణ మాట్లాడుతూ మహిళ గొప్పతనం గురించి కొనియాడారు.మహిళా మాతృమూర్తుల గురించి ప్రసంగించారు.తదుపరి రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కె.వి.మురళీ ధర రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు.మహిళల గొప్పతనాన్ని వారి సేవలను కొనియాడారు.రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళ అంటే ఒక వ్యక్తి కాదు శక్తి అని నిరూపిస్తున్నారు అని కొనియాడారు. అందుకే ఈ రోజు రోటరీ క్లబ్ తరుపున వివిధ రంగాల్లో పని చేస్తున్న మహిళా అధికారిణులను ఘనముగా సన్మాన కార్యక్రమము చేయడం జరుగుతుంది



అన్నారు.తదుపరి ఈ కార్యక్రమంలో మహిళా అధికారుణులు అయిన ఎక్సైజ్ సీఐ బి.సరితారెడ్డి,ఎంపీడీఓ సయ్యదున్నిసా,ఎపియస్ ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట సుబ్బమ్మ, మహిళా డాక్టర్స్ డాక్టరు చంద్రకళ,డాక్టర్ విజయ లక్ష్మి,డాక్టర్ శిల్పా రవి,డాక్టర్ శ్రీలత,డాక్టర్ లిఖిత,డాక్టర్ ఆశ,రోటరీ మెంబర్ చరణ కుమారి ఐసిడియస్ సీడీ పిఓ జయమ్మ,బాలికల కళాశాల వార్డెన్ మనో రాణి మరియు గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న స్టాఫ్ నర్సు లను సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ పెద్దలు ,సభ్యులు కుండా భాస్కర్, పి.నాగేశ్వర రెడ్డి,రంగేశ్వర రెడ్డి,రఫీ భాష, ఓబుల రెడ్డి,డాక్టర్ రఫిక్ బాష,డాక్టర్ సూర్య నారాయణరెడ్డి, శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు పోరుమామిళ్లలో మందకృష్ణ పర్యటన

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠం మండలంలో జరిగిన మాదిగ యువకుల జంట హత్యలు మరువకముందే కడప జిల్లాలో ఇటీవల మృత్యువాత పడ్డ ఇద్దరు మాదిగ యువకుల అనుమానాస్పద మరణాలు మాదిగ జాతి యావత్తును తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేశాయి. బద్వేలు నియోజకవర్గం లోని కలసపాడు మండలం ముద్దంవారిపల్లె గ్రామానికి చెందిన సగిలి ఇమ్మానుయేలు మరియు కాశినాయన మండలం గంగనపల్లె గ్రామానికి చెందిన కందుల దిలీప్ అనే మాదిగ యువకుల దుర్మరణాలు చెందడం అత్యంత దురదృష్టకరమని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ ఘటనల నేపథ్యంలో బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి అండగా నిలబడేందుకు మహాజనుల ఆత్మబంధువు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేడు బద్వేలు నియోజకవర్గంలోని పోరుమామిళ్ళ ప్రాంతంలో పర్యటించనున్నారు. బుధవారం ఉదయం పోరుమామిళ్ళ అంబేద్కర్ సర్కిల్ వద్ద నుండి ప్రారంభమయ్యే కాన్వాయ్‌లో బద్వేలు నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఎఫ్ ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మాదిగ యువకుల



అనుమానాస్పద మరణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజాలు వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కార్యవర్గ సభ్యులు ఓబుళాపురం శోభన్ కుమార్ నియోజకవర్గం అధ్యక్షులు యరబల్లె ఓబయ్య ప్రధాన కార్యదర్శి గడికోట బాల ఓబయ్య జిల్లా ఉపాధ్యక్షులు కమలాపురం ప్రసాద్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సగిలి జాకోబ్ పోరుమామిళ్ళ ఎంఈఎఫ్ అధ్యక్షుడు ఈరి ఆనంద్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వీరపోగు రాజేష్ ప్రధాన కార్యదర్శి ఈరి బాలుడు ఉపాధ్యక్షులు రాహుల్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నారిపోగు మనోజ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగంటి శ్రీరాములు ఘన నివాళులు

ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: పొద్దుటూరు తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఆమగంటి శ్రీరాములు 105వ జయంతి సందర్భంగా ఎన్జీ హోమ్ లో అధ్యక్షులు జె.రామసుబ్బయ్య మరియు ఈ ప్రమీల ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ కామ్రేడ్ శ్రీరాములు సేవలు అమూల్యమైనవి వారు ఉద్యోగుల పెన్నిధి ఉద్యోగులు పొందుతున్న ఫలాలు వారు అందించినవే మరియు రాజకీయ వేత్తగా ఎదిగి ప్రజాసేవ అందించారని తెలిపారు. అలాగే పూర్వపు ప్రెసిడెంట్ వెంకటస్వామి ని నాగన్న కి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇ.ప్రమీల, కోశాధికారి సి.సదాశివయ్య, వైస్ ప్రెసిడెంట్ నాగార్జున, వరప్రసాద్, ఆర్గనైజేషన్ సెక్రటరీ ప్రభంజన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ నారాయణరాజు,మధుసూదన్ రెడ్డి, వుమెన్ వింగ్ ఛైర్మన్ అరుణదేవి, గంగాదేవి, కుసుమకుమారి,జాయింట్ సెక్రటరీ సుజాత, పెన్షనర్స్ అధ్యక్షుడు దస్తగిరి రెడ్డి, సెక్రటరీ వెంకటయ్య, సుబ్బారెడ్డి మరియు లక్ష్మీనారాయణ, దేవానందు, సుధాకర్ రామ్మోహన్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.





## యునైటెడ్ క్రిస్టియన్ ప్రొటెక్షన్ ఇండియా కౌన్సిల్ ఆధ్వర్యంలో దైవ సేవకుల ఐక్య సదస్సు

కడప టౌన్, మేజర్ న్యూస్:క్రైస్తవ దైవ సేవకుల ఐక్య సదస్సులో వందలాదిగా పాస్టర్లు పాల్గొన్నారు. పాల్గొన్న పాస్టర్స్ ఈ కార్యక్రమాన్ని మల్లెం విజయభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కోలా ప్రసాద్ దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ పాల్గొని ప్రస్తుతం క్రైస్తవులపై జరుగుతున్న దాడుల విషయమై అలాగే మందిరాల విషయమై మాట్లాడుతూ క్రైస్తవులకు భద్రత విషయమై ప్రత్యేకమైన చట్టం ప్రభుత్వాలు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ క్రైస్తవ మంటే కులం కాదు క్రైస్తవం అంటే మతం కాదు మోక్షానికి మార్గం చూపిస్తుందని క్రైస్తవ పట్ల ఎవరికి ఎటువంటి హాని లేదని క్రైస్తవం ఎప్పుడు కులాలను మతాలను మార్చదని ప్రజలందరూ గమనించాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు క్రైస్తవులపై రోజురోజుకు పెరుగుతున్న దాడులను వెంటనే ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొని వాటిని నిర్మూలించాలని క్రైస్తవ లోకానికి ఒక మంచి భరోసా కల్పించాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో వందలాదిగా పాస్టర్లు పాల్గొని ఈ యొక్క సభను విజయవంతం చేశారు ఈ సభలో మల్లెం విజయ్ భాస్కర్ అలాగే షడ్రక్ పాస్టర్ ప్రశాంత్ దేవరాజు డేవిడ్ రాజ్ కృపా రాజు ఆనంద్ పాల్ రెడ్డి ఎం ఫిలిప్ వై మనషే మార్కు కడప పాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలాల్ సెక్రటరీలు అనేకమంది పాల్గొనడం విశేషం

## ఒత్తిడి అధిగమిస్తే పరీక్షల్లో విజయం

**పాలకొండు రాజశేఖర్ రెడ్డి , అట్లూరు మండల టిడిపి యువనాయకుడు**



అట్లూరు, మేజర్ న్యూస్: ఏపీలో పదో తరగతి పరీక్షలు ఈనెల 16వ తేదీ నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో అట్లూరు మండలం లో పదో తరగతి చదివే విద్యార్థులందరూ ఒత్తిడికి లోను కాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయాలని అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి కూడా పదో తరగతి పరీక్ష జీవితంలో చాలా కీలకమన్నారు పదో తరగతి పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగానే ఉన్నత చదువులు చదివేందుకు విద్యార్థులు నిర్ణయం తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు ఎలాంటి భయం, ఆందోళనకు గురవకుండా తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా పరీక్షలను బాగా రాసి మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు

## విజయభారతి పాఠశాలలో మహిళా దినోత్సవం

**- హాజరైన బెటర్ లైఫ్ ఆయుర్వేదిక్ డాక్టర్లు దివ్య,దీప్తి**

**- ప్రత్యేకంగా ప్రశంసించిన కరస్పాండెంట్ డాక్టర్ ఎన్. సేతు**

మదనపల్లె,మేజర్ న్యూస్ : భారతీయ జనతా మహిళా మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని విజయభారతి పాఠశాల నందు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా స్త్రీ జీవితంలోని శక్తి పంచకం అనే అంశంపై అతిథి ఉపన్యాసకులుగా బెటర్ లైఫ్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ డాక్టర్ దివ్య,డాక్టర్ దీప్తిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్. సేతు,బీజేపీ సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి,భారతీయ జనతా మహిళా మోర్చా బాలజ్యోతిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. సేతు మాట్లాడుతూ మా విద్యార్థినీలు ప్రముఖ ఆయుర్వేద వైద్యులుగా రాణించినందుకు గర్వపడుతున్నానని ప్రశంసించారు.విశ్వ ఆయుర్వేద పరిషత్ సభ్యులు డాక్టర్ రవికుమార్,డాక్టర్ బాల ప్రోత్సహం అభినందనీయమన్నారు.డాక్టర్ దివ్య,డాక్టర్ దీప్తి ఆయుర్వేద ప్రాముఖ్యత గురించి ఇచ్చిన ప్రసంగం అక్కడ ఉన్న ప్రముఖుల ప్రశంసలు అందుకుంది.పంచకర్మ చికిత్స గురించి చాలా క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కుటుంబ సభ్యులైన వి.మునివెంకటప్ప, వి.దినేష్,సునంద తదితరులు పాల్గొన్నారు.




## ఆశా వర్కర్ల కృషితోనే గ్రామాలకు ఆరోగ్య సేవలు

ఒంటిమిట్ట మేజర్ న్యూస్: ఆశా దినోత్సవం సందర్భంగాడాక్టర్. శివకుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ డెమో ఆర్. ప్రసన్న లత మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహిస్తున్న ఆశా దినోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆశా వర్కర్లు, ఎంపీ ఎ చి ఓ,పబ్లిక్ హెల్త్ నర్సు,హెల్త్ సూపర్ వై జ ర్స్ మరియు, ఆరోగ్య సిబ్బందికి ఉద్దేశించి ఆమె మాట్లాడు తూ మన గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో ఆశా వర్కర్ల పాత్ర చాలా ముఖ్యమైనది. గ్రామస్థుల దగ్గరకు వెళ్లి ఆరోగ్య సేవలను అందించడం, అవగాహన కల్పించడం, తల్లి మరియు శిశు ఆరోగ్యాన్ని కాపాడడం వంటి ఎన్నో బాధ్యతలను ఆశా వర్కర్లు నిబద్ధతతో నిర్వహిస్తున్నారు. అందుకే ఆశా వర్కర్లను ఆరోగ్య వ్యవస్థ యొక్క పునాది అని చెప్పవచ్చు.ఈ రోజు నిర్వహిస్తున్న కార్యక్రమం యొక్క ప్రధాన థీమ్ “అమ్మాయిల విద్య, సరైన ఆహారం మరియు వివాహానికి సరైన వయస్సు”. ఈ మూడు అంశాలు సమాజ అభివృద్ధికి చాలా కీలకమైనవి.అమ్మాయిల విద్య యొక్క ప్రాముఖ్యతమొదటగా అమ్మాయిల విద్య గురించి మాట్లాడుకుందాం. ఒక అమ్మాయి చదువుకుంటే ఒక కుటుంబం మాత్రమే కాదు, ఒక సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుంది అని మనం అందరం తెలుసు. చదువుకున్న అమ్మాయిలు తమ ఆరోగ్యం గురించి అవగాహన కలిగి ఉంటారు. వారు సరైన ఆహారం తీసుకోవడం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడం వంటి విషయాలలో ముందుంటారు.అమ్మాయిలకు చదువు అందించడం వల్ల చిన్న వయస్సులో పెళ్లిళ్లు తగ్గుతాయి. అలాగే ఆరోగ్యకరమైన కుటుంబాలు ఏర్పడతాయి. అందువల్ల ప్రతి గ్రామంలో తల్లిదండ్రులకు అమ్మాయిల విద్య యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం చాలా అవసరం.యువతిలో పోషకాహారంయువతిలో సరైన పోషకాహారం తీసుకోవడం చాలా ముఖ్యమైనది. ఈ వయస్సులో శరీరం వేగంగా అభివృద్ధి చెందుతుంది.




అందువల్ల సమతుల ఆహారం తీసుకోవడం అవసరం.పండ్లు, కూరగాయలు, పప్పులు, గుడ్లు, పాలు వంటి పోషకాహార పదార్థాలు తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలు అందుతాయి.మన దేశంలో చాలా మంది యువతులు అనీమియా (రక్తహీనత) సమస్యతో బాధపడుతున్నారు. ఇది ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. అనీమియా వల్ల అలసట, బలహీనత, తలనొప్పి, చదువులో దృష్టి తగ్గడం వంటి సమస్యలు వస్తాయి.అందుకే ఐరన్ , ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవడం, ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం చాలా అవసరం.దీవీ× మరియు ఆరోగ్య పర్యవేక్షణయువతిలో ఆరోగ్యాన్ని తెలుసుకోవడానికి దీవీ× ను పరీక్షించడం చాలా ఉపయోగకరం. దీవీ× ద్వారా ఒక వ్యక్తి బరువు సరైనదా లేదా తెలుసుకోవచ్చు. మనందరం కలిసి ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం కోసం కృషి చేద్దాం. అని తెలియ జేశారు ఈకార్యక్రమంలో ఎంపీ ఎ ఛ్ ఇ ఓ, నాగవల్లి, పి ఎ ఛ్ యన్ కళా వతమ్మ, సూపర్ వై జెర్స్, రమణయ్య, జ్యోతి కళ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్.పి.వి వ్యాక్సిన్

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్.పి.వి వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత తెలిపారు. మంగళవారం శ్రీరాముల పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హెచ్.పి.వి వాక్సిన్ గురించి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాగంగా ఆమె మాట్లాడుతూ 12 వ తేది అనగా గురువారం నుండి హెచ్.పి.వి వాక్సిన్ ప్రారంభిస్తు న్నామని, మహిళల ఆరోగ్యాన్ని రక్షించడం మరియు గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడం లక్ష్యంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వంప్రారంభించిందని ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించడం ప్రధాన ఉద్దేశం అని వివరించారు. హెచ్.పి.వి అనేది సాధారణంగా కనిపించే వైరస్‌ల సమూహం అని, ఈ వైరస్‌లో కొన్ని రకాల వల్ల గర్భాశయ క్యాన్సర్ సహా ఇతర క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని ఈ వైరస్‌కు వ్యతిరేకంగా ఇచ్చే హెచ్.పి.వి వ్యాక్సిన్ క్యాన్సర్‌కు దారితీసే సంక్రమణలను తగ్గించడంలో ఎంతో ప్రభావవంతంగా ఉంటుందని తెలిపారు. భారతదేశంలో మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా గుర్తించబడిందని, ప్రతి సంవత్సరం వేలాది మహిళలు ఈ వ్యాధి కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని



అందువల్ల చిన్న వయస్సులోనే హెచ్.పి.వి వ్యాక్సిన్ తీసుకోవడం అత్యంత ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమం కింద ముఖ్యంగా 14--15 సంవత్సరాల బాలికలకు ఉచితంగా హెచ్.పి.వి వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్రం లోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రతి మంగళవారం మరియు గురువారం ఈ టీకా వేస్తారని తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించి హెచ్.పి.వి వ్యాక్సిన్ ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భరత్ నారాయణ, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం..

**- ఎస్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లమాపురం భాస్కర్..**

కడప మేజర్ న్యూస్ : గత ఎన్నికల సందర్భంగా ప్రస్తుత పాలకులు అనేక హామీలు ఇచ్చారు. తీరా అధికారం వచ్చాక వాటిని విస్మరించడం తగదని స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లమాపురం భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా లక్షలాదిమంది యువత ఎదురుచూస్తున్న నిరుద్యోగ భృతి పథకానికి తాజా బడ్జెట్ సమావేశాలలో ఎలాంటి స్పష్టమైన కేటాయింపులు చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రాలు, దేశాలు వెళ్లవలసిన దుస్థితి



నెలకొంది.కనీసం ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగభృతి ఇస్తారనుకుంటే అది కూడా లేకపోయిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల చొరవ తీసుకొని న్యాయం చేయలని, లేనియెడల విద్యార్థి సంఘ నాయకులుగా ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించడం జరిగింది.



## అమనగంటి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

**కడప టౌన్, మేజర్ న్యూస్:** ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో అమనగంటి శ్రీరాములు జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం వ్యవస్థాపకుడు,అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య వ్యవస్థాపకులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులుగా పనిచేసి ఉద్యోగుల హక్కులకోసం జీవితకాలం శ్రీరాములు పోరాడారని కొనియాడారు. కామ్రేడ్ అమనగంటి శ్రీరాములు 105 వ జయంతిని ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.అమనగంటి శ్రీరాములు జయంతి సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు శంకర్ రెడ్డి, మునెయ్య లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నిత్యపూజయ్య,కోశాధికారి టీ. శ్రీనివాసులు, సహా అధ్యక్షలు టీ తిమ్మా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సి.సిద్దయ్య, బాల పుల్లయ్య, లక్ష్మీదేవి, సంయుక్త కార్యదర్శి సుహాసిని కుమారి, యన్ రాజశేఖర్, పద్మనాభరావు, శ్రీనివాసులు సిటీ అధ్యక్షులు కే. చిన్నయ్య, కార్యదర్శి సాంబశివరావు, విమెన్ వింగ్ ఛైర్మెన్ బి. కృష్ణ కుమారి, కన్వీనర్ ఎన్. ఎం. కుమారి, జానకి, అరుణ, మరియు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘము జిల్లా అధ్యక్షులు కాటమయ్య, పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ- యువకుడు మృతి



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : గుర్తుతెలియని వాహనం ఢీకొని మంజుల ప్రసాద్ (22) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు సీఐ విశ్వనాథరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల మేరకు శాంతినగర్ లో నివాసం ఉంటున్న మంజుల వెంకట రమణ కుమారుడు మంజుల ప్రసాద్ ముద్దనూరులో తన మిత్రుడి దగ్గరికి వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంలో ఎర్రగుంట్లకు బయలుదేరాడు. ముద్దనూరు రోడ్డులో ఉన్న ఐసిఎల్ సిమెంట్ ఫ్యాక్టరీ, సుంకులమ్మ గుడి సమీపాన బ్రిడ్జి వద్దకు రాగానే మంగళవారము తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులకు పూర్తి సౌకర్యాలు కల్పించాలి

## - ఏఎస్‌వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఓబయ్య..

కడప మేజర్ న్యూస్ : మార్చి 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఏఎస్‌వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఓబయ్య ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను కోరారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, ఫ్యాన్లు, విద్యుత్, సరైన కూర్చొనే ఏర్పాట్లు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసి విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సరైన రవాణా సౌకర్యాలు కల్పించాలని, పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం ఉండేలా పోలీస్ శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని కోరారు.పరీక్షల సమయంలో విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉండేలా



ఉపాధ్యాయులు, అధికారులు సహకరించాలని, పరీక్షా కేంద్రాల వద్ద తల్లిదండ్రులు మరియు ఇతరులు గుమికూడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యార్థులు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమైన ఈ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏఎస్‌వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఓబయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాలలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి : సిఐటియు

కలసపాడు మేజర్ న్యూస్ : సిఐటియు రాష్ట్ర మహాస భలు ఏప్రిల్ 17వ తేదీన నంద్యాల జరిగే ర్యాలీ బహిరంగ సభ జయప్రదంచేయండి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ .భైరవ ప్రసాద్ మంగళవారం ఆశ వర్కర్ల డే సమావేశం అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో ఏప్రిల్ 17, 18, 19 తేదీల్లో నంద్యాలలో జరిగే రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఆశ వర్కర్ల సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ .భైరవప్రసాద్ పాల్గొనడం జరిగింది



ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవ ప్రసాద్,సోమయ్య ప్రకాష్ సంయుక్తంగామాట్లాడుతూ.. రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 17 18 19 రాష్ట్ర కార్మిక వర్గం అంతా నంద్యాలకు రాబోతున్నది ఆ సందర్భంగా నంద్యాల్లో పెద్ద ఎత్తున రాష్ట్ర మహాబలు జరగబోతున్నాయని వారు అందులో భాగంగా కడప జిల్లాలోని ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభల పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు ఆశ వర్కర్లకు కనీస వేతనాలు కల్పించాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని గ్రాడ్యూట్ కల్పించాలని పనిభారం తగ్గించాలని, ఆశ వర్కర్లను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26,000 కల్పించాలని, ప్రభుత్వ పథకాలు కల్పించాలని, ఆశ వర్కర్లను సీనియార్టీ ప్రకారము ఏఎన్ఎంలుగా గుర్తించాలని ఆశవారకులకు హాస్పిటల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పథకాలు ఆశా వరకు కల్పించాలని వారు అన్నారు రాష్ట్ర మహాసభలు నంద్యాలలో ఏప్రిల్ 17, 18 ,19 న జరుగుతున్నాయని 17వ తేదీననంద్యాల్లోజరిగే పెద్ద ఎత్తున భారీ ర్యాలీ బహిరంగ సభ ఉంటుందని ఈ కార్యక్రమానికి సిఐటియు ఆధ్వర్యంలో ఉన్నటువంటి కార్మిక వర్గం అంతా కూడా నంద్యాలకు వచ్చి సిఐటియు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి అధ్యక్షులు రాజీ సౌదమ్మ లక్ష్మీదేవి గుర్రమ్మ బాలగురమ్మ,మాబున్నీ, సునీత జి.లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.